

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లు వంటి పథకాలను అమలుచేస్తున్నది. మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



సోమవారం 09.03.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 321 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


## 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్



- మహిళా ఉత్పత్తుల 'స్వయం ఏపీ' లోగో ఆవిష్కరణ
- మహిళా సంఘాలు రూపొందించిన 'స్వయం' ఉత్పత్తులే వాడాలి
- వచ్చే ఏడాదికి 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా చేస్తాం
- వెలుగు 2.0 కిందకు సెర్ప్, మెప్మా సంస్థలు
- పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు చర్యలు
- స్వయం సహాయ సంఘాలకు రూ.10,100 కోట్ల మెగా చెక్కు అందజేసిన సీఎం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఈ ఏడాదిలో మరో 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుడు చెప్పినట్టే ఏడాదిలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలు చేశామని, వచ్చే ఏడాదికి దేశంలో 6 లక్షల మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఉన్న రాష్ట్రం ఏపీనే అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటి నుంచి ఒక ఎంఎస్ఎంఈ ఉండాలని, అందులో 50 శాతం మహిళలే ఉండాలన్నది తన ఆకాంక్ష అని సీఎం అన్నారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినులతో కలిసి ముఖ్యమంత్రి ర్యాంప్ వాక్ చేస్తూ మహిళలకు అభివాదం చేశారు. అనంతరం స్వయం సహాయ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు సంబంధించి 'స్వయం ఏపీ' లోగోను ఆవిష్కరించారు.

మిగతా 2లో...

## మహిళల కోసం బీజేపీ వినూత్న కార్యక్రమం శక్తి



- మహిళా దినోత్సవం సందర్భంగా 'శక్తి' కార్యక్రమం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ 'శక్తి' శిబిరాలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "శక్తి" పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. మహిళల ఆరోగ్యం, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "స్వస్థ నారి, సశక్త పరివారి" అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని చెప్పారు. ఆరోగ్యవంతమైన మహిళ ద్వారానే శక్తివంతమైన కుటుంబం ఏర్పడుతుందని, ఆ కుటుంబం ద్వారా సమాజం బలపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా "శ్రీశక్తి పంచకం" పేరుతో ఐదు ముఖ్య సూత్రాలను మహిళలకు పరిచయం చేస్తున్నామని తెలిపారు. పోషణ, రక్షణ, యోగ, ఆత్మశక్తి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళలు ఆరోగ్యంగా ఉండేలా మార్గనిర్దేశం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా పౌష్టికాహారంపై దృష్టి సారిస్తూ, 50 సంవత్సరాలు దాటిన మహిళలు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించనున్నట్లు తెలిపారు. మిగతా 2లో...



## మహిళల గౌరవమే రాష్ట్ర ప్రగతికి సోపానం

- ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళలకు గౌరవం ఇచ్చే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని గుంటూరు–కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తల్లి, భార్య, చెల్లెలు వంటి పాత్రల్లో మహిళలు సమాజానికి అందిస్తున్న సేవలు అపారమని తెలిపారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్, డాక్టర్ ఏఎస్ రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని రాజధాని హోటల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చైల్డ్ కేర్ లీవ్‌లో పిల్లల వయస్సు పరిమితిని తొలగించడం ద్వారా మహిళా ఉద్యోగులకు ఊరట కల్పించిందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుకూలంగా ఉందని, కూటమి ప్రభుత్వానికి ఉపాధ్యాయులంతా మద్దతు ఇవ్వాలని కోరారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు పి సాయి విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ మహిళలకు అపారమైన తెలివితేటలు, సహనం వారి ఆభరణాలని పేర్కొన్నారు. కుటుంబ అభివృద్ధికి, తద్వారా సమాజ అభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు కుటుంబ అవసరాలను చూసుకోవడం సాధారణ విషయం కాదని కొనియాడారు.

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా నాయకత్వం, ఎమ్మెల్సీలు పరిష్కారం కోసం ముందుంటారని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు ఉర్దూ డీఐ షేక్ అబ్దుల్ ఖాసిం, పెదకాకాని ఎంఈఓ ఎన్ రమణయ్య, మంగళగిరి ఎంఈఓ ఎన్ ఉషాకుమారి, గుంటూరు వెస్ట్ ఎంఈఓ కె నాగేంద్రమ్మ, మిగతా 2లో...

## ప్రభుత్వాసుపత్రుల్లో 'ఏఐ' యుగానికి శ్రీకారం

- స్టార్టప్ సంస్థల ద్వారా ప్రయోగాత్మకంగా 18 ఆస్పత్రుల్లో సరికొత్త ఆవిష్కరణలు
- సుమారు 40 పరికరాలతో 15 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు
- సర్వైకల్ క్యాన్సర్, గుండె జబ్బులు, టీబీ, ఇతర అనారోగ్యాల గుర్తింపు
- అత్యాధునిక సాఫ్ట్వేర్ ఆధారంగా కూడా వైద్య సేవలు
- తక్కువ సమయంలో వ్యాధుల నిర్ధారణ - వైద్య సేవల్లో నాణ్యత మరింత మెరుగు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా తొలి అడుగులు, మరింత ముందుకు దూసుకువెళ్తాశీ
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 18 మంది ఇన్నోవేటర్లు ఏకకాలంలో రాష్ట్రంలో ఎంపికచేసిన 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలటు ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. దీనివల్ల వైద్యులకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారుపై అవగాహనతో రోగులకు ఉన్నత చికిత్స అందించేందుకు సమయం ఆదా అవుతుంది. అలాగే రోగులకు ఊరట లభిస్తుంది.

విశాఖ, అనంతపురం, గుంటూరు, కాకినాడ జీజీహెచ్, విజయవాడ ప్రభుత్వ వైద్య కళాశాల, పార్వతీపురం, తెనాలి జిల్లా ఆసుపత్రి, ఇతరచోట్ల పైలట్ ప్రాజెక్ట్ విధానంలో రకరకాల పరీక్షలు చేస్తున్నాయి.

**ఆసుపత్రుల్లో 'ఏఐ' సేవలు ఇలా :** రోగులు, వైద్యుల మధ్య జరిగే సంభాషణను రికార్డింగ్ చేయడం, దగ్గు ద్వారా టీబీని గుర్తించడం, గుండె జబ్బులు, రక్తహీనతను గుర్తించడం, సర్వైకల్ క్యాన్సర్ చికిత్సలో ఏఐ కెమెరా వినియోగం, చిన్నపిల్లల్లో న్యూరాలజికల్ డిజార్డర్స్, క్యాటరాక్ట్, గ్లూకోమా, సికిల్ సెల్ అనీమియా, రక్తహీనత, ఇతర పరీక్షలకు ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తున్నారు. అలాగే అవసరమైనచోట్ల అత్యాధునిక సాఫ్ట్వేర్ ను కూడా ఉపయోగిస్తున్నారు

**త్వరలో సీఎంకు నివేదిక :** ఇటీవల ఆసుపత్రుల్లో పైలట్ విధానంలో ప్రారంభమైన ఈ పరీక్షలు త్వరలో ముగియనున్నాయి. వీటి ఫలితాలపై సీఎం చంద్రబాబుకు నివేదిక అందజేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సీఎం ఆదేశాలు అనుసరించి, తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

మిగతా 2లో...

### మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో

## 16న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ



- 58 అడుగుల ఎత్తులో అమరజీవి కాంస్య విగ్రహం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- అమరజీవి స్మృతి వనం పరిశీలించిన మంత్రి సవిత

## బాలింతలకు బేబి కిట్ల పంపిణీ పథకం పునరుద్ధరణ

- మహిళల ఆరోగ్య సంరక్షణ కుటుంబాలకు శ్రీరామరక్ష
- 9 నుంచి జిల్లాల్లో బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభం!
- ఎన్సీడీ-04 ద్వారా మహిళా ఆరోగ్య సంరక్షణకు కృషి!
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సత్యకుమార్ యాదవ్



## మహిళల కోసం 3 లక్షల ఇళ్లు ... ఉగాదికి మరో లక్ష గృహ ప్రవేశాలు

- మహిళా సాధికారతకు పునాది వేసింది ఎన్టీఆర్
- మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చేసిన సీఎం చంద్రబాబు
- డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల రుణ పరిమితి
- "తల్లికి వందనం"తో 67 లక్షల తల్లులకు రూ.10 వేల కోట్లు
- ఉచిత బస్సు ప్రయాణంతో 45 కోట్ల మహిళలకు లబ్ధి
- 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ
- 5 వేల మినీ అంగన్వాడీలు ప్రధాన అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్
- లక్ష కుట్టు మిషన్ల పంపిణీకి శిక్షణ కార్యక్రమం



## 5 లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మహిళా శక్తిగా ఎదిగిన ప్రతి ఒక్క మహిళకు, రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు, గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి రాజధానిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు అనిత, సవిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, గుంటూరు జిల్లా కలెక్టర్ అన్సారియాలతో కలిసి పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ మహిళా శక్తిని కొనియాడారు. అంతకు ముందు సభా ప్రాంగణానికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత శక్తిని పెంచే విధంగా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేడు నవ్యాంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని వివరించారు. -2లో...

## ఆడపిల్లల వివాహాల కోసం 'షాదీ ముబారక్'



- మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి - మంత్రి ఎన్ఎండి ఫరూక్
- ప్రతి రంగంలో మహిళలకు సమాన అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**నంద్యాల(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావడమే సమాజ పురోగతికి పునాది అని జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని మునిసిపల్ టౌన్ హాలులో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మిగతా 3లో...

## డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణాలు

- మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే సమాజ అభివృద్ధి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి(జర్నలిస్ట్ ఫైల్) :** మానవ జాతి మనుగడకు ప్రాణం పోసే స్త్రీలు సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింతగా రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గతంలో మహిళలకు సరైన ప్రాధాన్యత లేకపోయినా, స్వర్గీయ ఎన్టీఆర్ హయాం నుంచి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.

ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సంక్షేమానికి కొత్త దిశలు తెరుచుకున్నాయని, మిగతా 3లో...

# మహిళల కోసం బీజేపీ వినూత్న కార్యక్రమం 'శక్తి'



(మొదటి పేజీ తరువాయి)

సమాజంలో మహిళలు తమను తాము రక్షించుకునే విధానాలపై కూడా అవగాహన కల్పిస్తామని అన్నారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించడంపై, ఆధ్యాత్మిక చింతనతో కూడిన ఆత్మశక్తిని పెంపొందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో సుశ్రుత సంహిత, అష్టాంగ యోగాలకు సంబంధించిన అంశాలపై ప్రదర్శనలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ శిబిరాల్లో మహిళలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన చికిత్స సేవలు కూడా అందిస్తామని తెలిపారు.

ఇదివరకు ఒక నెల రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశా వర్కర్ల ద్వారా మహిళలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పుడు దీనిని ప్రత్యేక శిబిరాల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నామని పీవీఎన్ మాధవ్ వెల్లడించారు.

# 16న పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగ ఫలితం భావితరాలకు తెలియజేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న ఆయన విగ్రహ పనులను శనివారం మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మృతి వనంలో ఆయన కాంస్య విగ్రహాన్ని అమరజీవి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తోందన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఎత్తైన ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే స్మృతి వనం లక్ష్యమన్నారు. ఈ నెల 16న అమరజీవి 125వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహావిష్కరణను చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు తరలిరానున్నారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. వాసవీ మాత పేరుతో ఆమె జన్మించిన పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మార్చామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఆమె, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పొట్టి శ్రీరాముల విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5 లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని మహిళలందరూ తమ కాళ్ళ మీద తమ నిలబడేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. .మహిళలకు వెన్నుదన్ను గా నిలిచిన నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. సెర్ప్, డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన రుణాలతో ఎంట్రపెన్యూర్‌లుగా ఎదిగిన మహిళల ఆడియో-వీడియో ప్రదర్శనను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ఒక మహిళా పారిశ్రామికవేత్త ఉండాలన్నది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం. 2024-25లో ఇప్పటికే లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాం. 2026-27 నాటికి ఈ సంఖ్యను 5 లక్షలకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం 38 వేల కోట్ల రూపాయల భారీ ఆర్థిక సహకారాన్ని అందించింది. కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నాం. పేద మహిళల కోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం చిన్న వ్యాపారులకు, సాధారణ మహిళలకు ఎంతో మేలు చేకూరుస్తోందని సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా మహిళలకు ఒనగూరిన లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు. వచ్చే ఎన్నికల నాటికి సగం మంది మహిళలు రాజకీయ పదవులను పొందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చారిత్రాత్మక చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథంలో వేగంగా దూసుకుపోతోందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, తద్వారా రాష్ట్రం బలోపేతం అవుతుందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలందరూ అందిపుచ్చుకుని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# 'స్వయం' బ్రాండ్ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్

(మొదటి పేజీ తరువాయి)



ఐదుగురు ఉత్తమ ఎంట్రపెన్యూర్‌లకు వేదికపై సన్మానం చేసి అభినందించారు. 6,81,506 మంది మహిళలకు వివిధ విభాగాల నుంచి సబ్సిడీతో ఇచ్చే రూ. 10,100 కోట్ల రుణాల మెగా చెక్కును అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు :** 'తెలుగింటి ఆడపడుచులకు, దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. కష్టానికి, ప్రేమకు, త్యాగానికి ప్రతిరూపం మహిళలు. స్త్రీలను ఆరాధించి, పూజించిన చోట సంపదకు లోటు ఉండదు. ముఖ్యమంత్రిగానే కాదు..వ్యక్తిగతం గానూ ఆడబిడ్డలనూ అభిమానిస్తా. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈసారి హక్కులు, న్యాయం, చర్యలు అనే కొత్త థీమ్‌ని ప్రవేశపెట్టారు. మహిళా హక్కులు కాపాడటం, చట్టపరంగా న్యాయం చేయడం, వారి ఉన్నతికి చర్యలు తీసుకోవడం ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేలా థీమ్‌ను తీసుకున్నాం. మంత్రివర్గంలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారు. దేశ అధ్యక్షురాలిగా ఒక గిరిజన మహిళ ఉన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మన ఆడ పడుచే. ఏటా బడ్జెట్‌ను సమర్థవంతంగా ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ రూపకల్పనకు మారుపేరు మహిళలు. కుటుంబానికి వచ్చిన ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగించే మన మహిళలే నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు. త్వరలో ఏపీ హైకోర్టుకు చీఫ్ జస్టిస్ కూడా మహిళే రాబోతున్నారు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**మహిళా సాధికారతకు బాటలు వేసింది ఎన్టీఆర్ :** 'కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికే పనిచేస్తోంది. 2019-2024 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగి తీవ్రంగా నష్టపోయాం. పేదలకు న్యాయం చేయాలి, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తేవాలని కూటమిగా ఏర్పడ్డాం. మహిళలకు శక్తి సామర్థ్యాలను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. మహిళల పేరుపైన మీద ఇంటి స్థలాలు, రుణాలు, సంక్షేమ పథకాలను ఇస్తున్నాం. మొదటగా ఆడబిడ్డలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. విద్యలో మహిళలను ప్రోత్సహించేందుకు పద్మావతీ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 8 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దానికి కొనసాగింపుగా కళాశాలల్లో, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు రానున్నాయి. ఎమ్మెల్యేలు కావాలనుకునే మహిళలు దీనికి సిద్ధంగా ఉండాలి. మహిళకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఉద్యోగాలు, కాలేజీల్లో రిజర్వేషన్లు పెడితే కొందరు వ్యతిరేకించారు. అయినా ఆడబిడ్డలు పైకి రావాలనే ఉద్దేశంతో ముందుకెళ్లాను. మగవాళ్ల కంటే ఎక్కువ ఆదాయం మహిళలు ఆర్జిస్తున్నారు. 1997లో ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే ఆలోచించి ఆడపిల్లల సంరక్షణ పథకం తెచ్చి రూ. 5 వేలు డిపాజిట్ చేశాం. స్కూల్‌కు వెళ్లే 8, 9, 10 తరగతి విద్యార్థినులకు సైకిళ్లు ఇచ్చి ప్రోత్సహించాను' అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**స్త్రీశక్తి ద్వారా ఇప్పటికి 50 కోట్ల బస్సు ప్రయాణాలు :** డ్వాక్రా, మెప్మా సంఘాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. . గృహ హింసపై డ్వాక్రా సంఘాల్లో చర్చ జరగాలి. ప్రతీ ఇంట్లో ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత స్వయం సహాయక సంఘాలది. ఎంతమంది బిడ్డలున్నా తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇచ్చి మహిళల్ని గౌరవించాం. స్త్రీశక్తి పథకంతో బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతేడాది ఆగస్టు 15న ప్రారంభించిన ఈ పథకం కింద ఇప్పటికి 50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారు. దీపం పథకంతో మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇచ్చాం. ఇప్పుడు 3 సిలిండర్లు ఏడాదికి ఉచితంగా ఇస్తున్నాం. అమెరికా-ఇరాన్ యుద్ధం మన మార్కెట్లను ప్రభావితం చేస్తోంది. పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో సిలిండర్ ధర పెరిగినా ఆడబిడ్డలకు ఉచితంగానే అందిస్తాం. గత ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తామని చెప్పాం. ఇప్పటికి 1,12,686 మంది మహిళలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేశారు. డ్వాక్రా సభ్యులు, మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తారని, దీనివల్ల బ్యాంకులు విరివిగా రుణాలు ఇస్తున్నాయి' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**స్వయం బ్రాండ్లకు నేనే బ్రాండ్ అంబాసిడర్ అవుతా :** 'ప్రతీ ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలని సంకల్పించాం. మన ఆడబిడ్డలు ఏదైనా మంచి పని కోసం సంకల్పం తీసుకున్నారంటే అది సాధించే వరకు వదలరు. 'స్వయం ఏపీ బ్రాండ్'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియోగించుకోవాలి. అదే జరిగితే రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది ఉన్న డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది వినియోగించుకుంటారు. మన బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుంది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నేను తీసుకుంటాను. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యం. మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారు. కావాల్సిన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యత నాది. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలది. మీ ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటాము. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి నేను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. మహిళా పారిశ్రామికవేత్తలుగా నా భార్య, కోడలు సమర్థవంతంగా రాణిస్తున్నారు. హెరిటేజ్ నుంచి వస్తున్న సంపాదనతో నేను, లోకేష్ గౌరవంగా రాజకీయాలు చేస్తున్నాం. వారిలాగే ప్రతీ ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది నా ఆకాంక్ష. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తాం' అని సీఎం ప్రకటించారు.

**మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సురక్షితం :** 'మహిళల ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల్ని శక్తివంతంగా తీర్చిదిద్దుతాం. మహిళా అభివృద్ధి కోసం ఓ బ్లూప్రింట్ రూపొందించాం. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలి. అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలన్నది నా కోరిక. మహిళా సంఘాలు, ఎంఎస్ఎంఈలు తయారు చేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన స్వయం బ్రాండ్‌ను ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడతాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పీ4 విధానం తీసుకొచ్చాం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారుచేశారు. మహిళలకు రక్షణ కరవైంది. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలి. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలి. సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయి. విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది' అని సీఎం అభిప్రాయపడ్డారు.

**ఉమ్మడి కుటుంబమే అతిపెద్ద సంపద :** 'మనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. మన దేశానికి ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద. రేషన్, పెన్షన్, ఇంటి కోసం కుటుంబం విడిపోకూడదు. కుటుంబం వల్ల మనకు భద్రత వస్తుంది. పెద్ద వయసులో తల్లితండ్రులు ఒంటరిగా ఉండిపోతున్నారు. వృద్ధాప్య రేటు ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలను ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాం. అదనంగా పెన్షన్, కుటుంబాన్ని బట్టి డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. 58 శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. కొందరు అసలు వద్దనుకుంటున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చాం. ఇద్దరు పిల్లలు ఉంటే మహిళలకే కాకుండా మగవారికి కూడా రెండు నెలల పాటు మెటర్నిటీ సెలవులిస్తాం. రాష్ట్రంలో ఆదాయం పెరగాలంటే అభివృద్ధి జరగాలి. అది సుపరిపాలనతోనే సాధ్యం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీగా తరలి వచ్చారు.

# మహిళల గౌరవమే రాష్ట్ర ప్రగతికి సోపానం

(మొదటి పేజీ తరువాయి)



గొలుసు నాంచారమ్మ గర్ల్స్ హై స్కూల్ రైలుపేట ప్రధానోపాధ్యాయురాలు పి ప్రమీలరాణి తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా 100 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి సాయి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఎన్ భాస్కరరావు, జిల్లా మహిళా కార్యదర్శి పద్మావతి, రాష్ట్ర నాయకుడు షేక్ అబ్దుల్ ఖలీల్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ పి లలిత బాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎన్ వేణుగోపాల్, గుంటూరు నగర అధ్యక్షుడు కె వి రాఘవులు, ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, నగర ఉపాధ్యక్షులు టి రవి, క్రీస్తు రాజు, వెంకటేశ్వర్లు నాయక్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో 'ఏఐ' యుగానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)



ఏఐ ఆధారిత సేవల ద్వారా తక్కువ సమయంలో నాణ్యమైన వైద్య సేవలను ఎక్కువ మందికి అందించేందుకు వీలవుతుందని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ఈ సేవలను అబా ఐడి తో అనుసంధానం చేసి రోగుల వివరాలను డిజిటలైజేషన్ చేస్తారని తెలిపారు.

**సీఎం చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సహకారంతో!:** ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి అనుగుణంగా 'రతన్టాటా ఇన్నోవేషన్ హబ్' సహకారం, మంత్రి సత్యకుమార్ ఆదేశాలు అనుసరించి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ తదుపరి చర్యలకు ఉపక్రమించారు. వైద్య సేవల్లో టెక్నాలజీ వినియోగంపై సౌరబ్ గౌర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

**దేశవ్యాప్తంగా దరఖాస్తుల ఆహ్వానం :** పారదర్శక చర్యల్లో భాగంగా నూతన ఆవిష్కరణలు చేసే వారి నుంచి దరఖాస్తులను 'ఏపీ మెడ్క్ ఇన్నోవేషన్ చాలెంజ్' పేరుతో దేశవ్యాప్తంగా దరఖాస్తులను ఆరోగ్యశాఖ ఆహ్వానించింది. వీటి పరిశీలన, సిఫార్సు కోసం ప్రత్యేకంగా 'క్యాథ్' (కమిటీ ఫర్ అప్లయిడ్ టెక్నాలజీస్ ఇన్ హెల్త్) కమిటీని ఏర్పాటుచేసింది. ఇందులో వైద్య, టెక్నాలజీ రంగాల్లో పేరు ప్రఖ్యాతలు కలిగిన డాక్టర్ వి.రామనాధన్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు), డాక్టర్ మోనా దుగ్గల్ (ఐసీఎంఆర్-డైరెక్టర్), డాక్టర్ సుహేల కపూర్ (ఏఐ నిపుణులు-ఐసీఎంఆర్), డాక్టర్ శివకుమార్ (ఫౌండర్ స్వస్తి- ఎన్జీఓ ఆర్గనైజేషన్), డాక్టర్ రాకేష్ కల్పల (ఏఐజీ హాస్పిటల్స్-హైదరాబాద్), సంగీత్కుమార్ (మెడ్క్ నిపుణులు), సర్వేశ్సింగ్ (మేనేజింగ్ డైరెక్టర్-మరిచి వెంచర్స్)లు సభ్యులుగా ఉన్నారు.

**3 అంచెల్లో దరఖాస్తుల పరిశీలన- జాబితా ఖరారు :** వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించిన 'ఏపీ మెడ్క్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ పిలుపు అనుసరించి ప్రభుత్వానికి 297 నూతన అప్లికేషన్స్ వచ్చాయి. క్యాథ్ కమిటీ మూడు అంచెల్లో పరిశీలన జరిపి, చివరిగా 297లో 18 అప్లికేషన్లు ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. నిపుణుల కమిటీ వీటి ఎంపికలో అనేక జాగ్రత్తలు తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఖరారుకు మూడునెలల వరకు సమయం పట్టింది.

**4 విభాగాల్లో పరీక్షలు**

**1.డయాగ్నస్టిక్ టూల్స్ కేటగిరి:** శాలిసిట్ టెక్నాలజీస్, సన్ఫాక్స్ టెక్నాలజీస్, ఆర్ట్ పార్క్, కాగ్నిటివ్ బోటిక్ టెక్నాలజీస్ సంస్థలు తాము ప్రతిపాదించిన అప్లికేషన్స్ ద్వారా ఎంపికచేసిన ఆసుపత్రుల్లో పరీక్షలు చేస్తున్నాయి.

చాగల్లు పీహెచ్సీ (వెస్ట్ గోదావరి), రాజానగరం ఉప ఆరోగ్య కేంద్రం (తూర్పుగోదావరి) అనంతపురం జీజీహెచ్, విశాఖలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో ఈ సంస్థలు పరీక్షలు చేస్తున్నాయి.

దగ్గు ద్వారా టీబీ గుర్తించడం, గుండె జబ్బులను ఎర్లీగా గుర్తించడం, చిన్న పిల్లలకు న్యూరాలజికల్ సమస్యలు కు అనుగుణంగా చికిత్స అందించడం, పూర్వ డేటా ఆధారంగా డెంగ్యూ జ్వరాల అవుటు బ్రేక్స్‌ను ముందుగానే గుర్తించడం వంటి ప్రక్రియ ఈ ఆసుపత్రుల్లో కొనసాగుతోంది.

**2.పోర్టబుల్ పాయింటు ఆఫ్ కేర్ కేటగిరి :** పెరివింకిల్ టెక్నాలజీస్, రెమిడియో ఇన్నోవేటివ్ సొల్యూషన్స్, ప్రైమరీ హెల్త్ టెక్, హువెల్ లైఫ్ సైన్సెస్, సిగటపుల్ టెక్నాలజీ సంస్థలు డయాగ్నస్టిక్ సెంటర్లు లేకుండానే కేవలం సూటుకేసుల్లో ఇమిడిపోయే అత్యాధునిక పరికరాలతో రకరకాల పరీక్షలు చేస్తున్నాయి.

ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్లో సర్వైకల్ క్యాన్సర్ను గుర్తిస్తున్నారు. ఇక్కడే క్యాటరాక్ట్, డయాబెటిక్ న్యూరోపతి వైద్యంలో పరికరాలు వినియోగిస్తూ రోగులను పరీక్షిస్తున్నారు.

లిటీబీని నిర్ధారించే ఆర్టీపీసీఆర్ పరికరాలు, ఎనిమియా, టూకేమియాను 'బ్లడ్ స్లైడ్' ఆధారంగా గుర్తించే పరీక్షలు విజయవాడ జిజిహెచ్లో జరుగుతున్నాయి. విజయవాడ సిటీ డయాగ్నస్టిక్ సెంటర్లో ప్రత్యేకంగా సిద్ధంచేసిన సూటుకేసులోని కిట్ల ద్వారా షుగర్, కిడ్నీ, థైరాయిడ్, ఇతర రక్త పరీక్షలు చేస్తున్నారు.

**3.స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరిబుల్స్ కేటగిరి (శరీరానికి ఉపపరికరాలు అమర్చి) :** కేర్ఎన్ఎక్స్ ఇన్నోవేషన్స్, స్టార్టూన్ ల్యాబ్స్, వెల్లిటిక్స్, కార్డియో మెట్ కేర్ ప్లస్, ఇన్యాసిల్ టెక్నాలజీస్ సంస్థలు శరీరానికి అమర్చే ఉపపరికరాల సాయంతో నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో తేలికపాటి అక్సిజన్, కీళ్లనొప్పుల మూలాలను వెంటనే గుర్తించడం, వైద్యులు, రోగి మధ్య జరిగే సంభాషణను రికార్డు చేసి, రోగ నిర్ధారణ, ప్రిస్కిప్షన్ సిద్ధంచేయడం వంటి పరీక్షలు పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి, తెనాలి జిల్లా ఆసుపత్రి, విశాఖలోని విక్టోరియా ఆసుపత్రి, కాకినాడ జీజీహెచ్, పార్వతీపురం జిల్లా ఆసుపత్రుల్లో జరుగుతున్నాయి.

**4.రిమోట్ కేర్ టెలిమెడిసిన్ కేటగిరి :** మోనేరి ఏఐ, రెజువెన్ మెడికేర్, వ్యూహ మెడేటా, డీప్ ఫాక్ట్స్ సంస్థలు రక్త నమూనా తీసుకోకుండానే కంటి ఫొటోతో రక్తహీనత గుర్తించడం, స్టెతస్కోపునకు అదనంగా చిన్న పరికరాన్ని అమర్చి, ఈసీజీ లేనిచోట్ల గుండె సమస్యలు గుర్తించడం, సర్వైకల్ క్యాన్సర్ను గుర్తించడం, ఐసీయూల్లో ఉండే రోగులకు పరికరాలు అమర్చి నిరంతరం బీపీ, పల్స్, శరీర ఉష్ణోగ్రత, ఇతర మానిటరింగ్ పరీక్షలు చేస్తున్నారు. పాడేరు జీజీహెచ్, కర్నూలు, అనంతపురం జీజీహెచ్, తిరుపతి రుయాలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి.

**వైద్యులు వర్సెస్ రోగులు :** ఆసుపత్రిల్లో వైద్యులు, రోగుల మధ్య జరిగే సంభాషణను ల్యాప్ టాప్ (అతి చిన్న మైకుల సాయంతో)లో నిక్షిప్తం చేస్తున్నారు. ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం క్షణాల్లో ముఖ్యమైన సమాచారంతో వైద్యుల అభిప్రాయం, సిఫారసు చేసిన మందులతో సమ్మరీ తయారవుతుంది.

**త్వరలో క్యాథ్ కమిటీ పరిశీలన! :** ప్రస్తుతం పైలటు ప్రాజెక్టు కింద ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్న సంస్థలు ఇప్పటివరకు సాధించిన ఫలితాలను త్వరలో క్యాథ్ కమిటీ విశ్లేషిస్తుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు.

# బాలింతలకు బేబి కిట్ల పంపిణీ పథకం పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళల ఆరోగ్యం కుటుంబాలకు శ్రీరామ రక్ష వంటిదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రపంచ జనాభాలో సగం వరకు ఉన్న మహిళల సాధికారతకు ఆర్థిక స్వావలంబనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇదే సమయశీలో మహిళల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి నేడొక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కితాబునిస్తూ ఆరోగ్య సంరక్షణ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలకు ప్రభుత్వాసుపత్రుల ద్వారా ఉచితంగా ఉన్నత వైద్యాన్ని చేరువచేసే ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ఆశాల దగ్గర నుంచి రకరకాల హోదాల్లో కలిపి సుమారు 70వేల మంది మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు ఆశాల ద్వారానే ప్రారంభమవుతున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవించిన మహిళలకు ఖరీదైన 'బేబి కిట్టు' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలో ఈ పథకాన్ని అమలుచేస్తామని తెలిపారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం అక్కసుతో రద్దుచేసిందని తెలిపారు.

**3నెలలపాటు కొనసాగనున్న హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీ :** గతనెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన హెచ్పీవీ వ్యాక్సిన్ను ఉచితంగా 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల (3.45 లక్షల మంది)లోపు ఉన్న బాలికలకు జిల్లాల్లో ఇచ్చే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభం కాబోతుందని మంత్రి శ్రీ సత్యకుమార్ తెలిపారు. 3 నెలలపాటు ఈ కార్యక్రమం నిరాంటకంగా కొనసాగుతుందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్లు పెరగకుండా కట్టడి చేసేందుకు వీలవుతుందని చెప్పారు. తన తల్లి, సోదరి క్యాన్సర్ వ్యాధి కారణంగా దూరమయ్యారని, అందువల్లే మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకాన్ని ఎన్సీడీ-4 సర్వే కొనసాగించే పైలుపై సంతకం పెట్టానన్నారు. దీని ప్రకారం 95 లక్షల మందికి ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో మరోసారి పరీక్షించాలని గుర్తించిన వారు ఓరల్లో 5.49 లక్షలు, బ్రెస్ట్-2.71 లక్షలు, సర్వైకల్ క్యాన్సర్లో 3.73 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే 60%-70% వరకు నయమవుతుందని వెల్లడించారు.

**సహజ ప్రసవాలు పెరిగేలా.. :** రక్తహీనత కలిగిన గర్భిణులకు కార్బాక్సీమాల్టోజ్ ఇంజెక్షన్లను ఇచ్చే కార్యక్రమం త్వరలో రాష్ట్రంలో ప్రారంభం కాబోతుంది ఒక్కొక్క ఇంజెక్షన్ ధర రూ 1,478. ప్రస్తుతం బాలింతలకు మాత్రమే ఇస్తున్నారు. మహిళల ఆరోగ్యంలో ప్రధాన సమస్యగా ఉన్న రక్తహీనతను పారదోలేందుకు 'అనిమియా ముక్త భారత్' కింద తీసుకుంటున్న చర్యలు, సత్ఫలితాలతో ఏపీ పేరు దేశంలోనే రెండోస్థానంలో ఉంది. బాలికల్లోనూ రక్తహీనత తగ్గించేందుకు నిర్దిష్ట ప్రణాళికలతో ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమబద్ధం కాకుండా ఇస్తున్నారు. బాలికల్లో రుతుక్రమ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పిస్తున్నారు. గతంలో ఐదు లక్షల వరకు శానిటరీ నాప్కిన్ పంపిణీని 10 లక్షలు పెంచారు.

సహజ ప్రసవాలు పెరిగేందుకు, సిజేరియన్లు తగ్గించేందుకు ప్రత్యేకంగా మిడ్వైఫరీ కోర్సును 18 నెలలపాటు నిర్వహించగా శిక్షణ పొంది ప్రస్తుతం తెనాలి వంటి ఆసుపత్రుల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులవల్ల సిజేరియన్లు తగ్గుతున్నాయి. తణుకు జిల్లా ఆసుపత్రి, రాజమహేంద్రవరం జీజీహెచ్లో పనిచేసే గైనిక్కులు, స్టాఫ్ నర్సులు, మత్తు మందు వైద్యులకు సహజ ప్రసవాలు పెంచేందుకు, సిజేరియన్లో 'సేఫ్' మెథడ్స్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ వారి సహకారంతో త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవానంతరం తల్లీబిడ్డలను అంబులెన్సుల ద్వారా ఉచితంగా ఇళ్ల వద్దకు ప్రభుత్వం చేరుస్తోందని మంత్రి సత్యకుమార్ వివరించారు. గర్భస్థ శిశువుల్లోని లోపాలను గుర్తించేందుకు ధర్మవరంతో కలిపి 8 సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు ఎన్టీఆర్ వైద్యా సేవ ట్రస్టు ద్వారా అనుబంధ ఆసుపత్రుల్లోనూ ఈ సౌకర్యంగా ఉచితంగా అందుబాటులో ఉందని చెప్పారు. మాతా, శిశు మరణాల తగ్గింపునకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. గత ఏడాది సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు తొలివారం నిర్వహించిన స్వస్ నారీ సశక్త్ పరివార్ కింద బీపీ నుంచి క్యాన్సర్ వరకు 57 11 లక్షల మంది మహిళలు, చిన్నారులు వైద్య సేవలు పొందారని గుర్తుచేశారు.

# టీ20 ప్రపంచ కప్ మనదే.. చరిత్ర సృష్టించిన టీమ్ఇండియా



**అహ్మదాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) :** డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్ను సొంతం చేసుకుంది. ఫైనల్లో న్యూజిలాండ్పై 96 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. దీంతో మూడోసారి ట్రోఫీని దక్కించుకొని టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. మరే జట్టు కూడా మూడు టైటిళ్లను గెలుచుకోలేదు. ఎంఎస్ ధోనీ (2007), రోహిత్ శర్మ (2024) తర్వాత భారత్కు కప్ అందించిన సారథిగా సూర్యకుమార్ యాదవ్ నిలిచాడు. ఆతిథ్య జట్టు స్వదేశంలో ట్రోఫీ గెలవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. సారథిగా తొలిసారే మెగా టోర్నీలో జట్టును విజేతగా నిలిపిన ధోనీ సరసన ఇప్పుడు సూర్య చేరాడు.

ఫైనల్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. టిమ్ సీఫెర్ట్ (52) టాప్ స్కోరర్. మిచెల్ శాంట్నర్ (43) రాణించాడు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. భారత బౌలర్లు సమష్టిగా రాణించి కివీస్ను కట్టడి చేశారు. సెమీస్లో దక్షిణాఫ్రికాపై మెరుపు శతకం చేసిన ఫిన్ అలెన్ (9)ను ఔట్ చేసిన అక్షర్ పటేల్ భారత్కు తొలి బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత బుమ్రా పదునైన బౌలింగ్ దెబ్బకు కివీస్ కుదేలైంది. ఇషాన్ కిషన్ అద్భుతమైన క్యాచులు పట్టాడు. కివీస్ బ్యాటర్లలో రచిన్ (1), గ్లెన్ ఫిలిప్స్ (5), మార్క్ చాప్మన్ (3) ఘోరంగా విఫలమయ్యారు. డారిల్ మిచెల్ (17), జేమ్స్ నీషమ్ (8) కూడా ఎక్కువ పరుగులు చేయలేకపోయారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4, అక్షర్ పటేల్ 3.. హార్దిక్, వరుణ్, అభిషేక్ శర్మ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా బుమ్రా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్గా సంజు శాంసన్ నిలిచారు.

**ఆ ముగ్గురు దూకుడుగా..** :టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన భారత్కు శుభారంభం దక్కింది. మొన్నటి వరకూ ఫామ్ కోల్పోయి విమర్శలపాలైన అభిషేక్ శర్మ (52: 21 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్లు) అదరగొట్టాడు. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. మరోవైపు గత రెండు మ్యాచుల్లో కీలక ఇన్నింగ్స్లు ఆడిన సంజు శాంసన్ (89: 46 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్లు) తన జోరు కొనసాగించాడు. అభిషేక్తో కలిసి మొదటి వికెట్కు 98 పరుగులు జోడించాడు. అభిషేక్ ఔటైన తర్వాత క్రీజ్లోకి వచ్చిన ఇషాన్ కిషన్ (54: 25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్లు) మరింత రెచ్చిపోయాడు. సంజుతో కలిసి రెండో వికెట్కు 105 పరుగులు జోడించాడు. అయితే, నీషమ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి భారత్ను కాస్త దెబ్బ కొట్టాడు. ఆఖర్లో శివమ్ దూబె (26లి: 8 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్లు) దూకుడుగా ఆడేశాడు. దీంతో భారత్ స్కోరు బోర్డు 250ం మార్క్ను దాటేసింది. కివీస్ బౌలర్లలో నీషమ్ 3.. హెన్రీ, రచిన్ రవీంద్ర చెరో వికెట్ తీశారు.

**ప్రపంచకప్ విజయం దేశం గర్వపడేలా చేసింది: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

ప్రపంచకప్ విజయం దేశం గర్వపడేలా చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత్ జట్టుకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. "మూడుసార్లు కప్ను గెలుచుకున్న ఏకైక జట్టుగా భారత్ ఘనత సాధించింది. వరుసగా 2 సార్లు కప్ను గెలుచుకున్న జట్టుగా కూడా భారత్ ఖ్యాతి గడించింది. భవిష్యత్లో మన క్రికెట్ జట్టు మరిన్ని విజయాలు సాధించాలి" అని రాష్ట్రపతి ట్వీట్ చేశారు.

**శెభాష్ టీమ్ఇండియా: సీఎం చంద్రబాబు**

టీ20 ప్రపంచకప్లో గెలుపొందిన భారత్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. మూడుసార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. "శెభాష్ టీమ్ఇండియా.. దేశం మీ విజయాన్ని చూసి గర్విస్తోంది" అని సీఎం అన్నారు.

**ఈ విజయం దేశ ప్రజలందరికీ గర్వకారణం: తెలంగాణ సీఎం రేవంత్**

ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అభినందనలు తెలిపారు. 'టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ అద్భుత విజయం సాధించింది. ఈ విజయం దేశ ప్రజలందరికీ గర్వకారణం. మ్యాచ్ ఆరంభం నుంచి చివరి వరకు భారత జట్టు అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించింది. టీమ్ఇండియా సాధించిన విజయం దేశ క్రీడా రంగానికి గౌరవం తెచ్చింది' అని సీఎం అన్నారు.

**దేశం మొత్తం గర్వపడుతోంది: ఏపీ మంత్రి నారా లోకేశ్**

భారత క్రికెట్ చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. "సంజు, అభిషేక్ అద్భుత ప్రదర్శనతో జట్టుకు బలమైన పునాది వేశారు. మరోసారి ఛాంపియన్స్గా నిలిచిన భారత్కు అభినందనలు. ఈ విజయంతో దేశం మొత్తం గర్వపడుతోంది" అని లోకేశ్ అన్నారు.

# డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణాలు



(మొదటి పేజీ తరువాయి)

మహిళల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమంత్రి లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఏ రంగంలోనైనా తాము బలహీనులమనే భావనను దరిచేరనీయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మహిళలకు పిలుపునిచ్చారు. 1996 నుంచి డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు రూ.328 కోట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. డ్వాక్రా సంఘాలకు రూ.5 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలవుతోందని, గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. త్వరలోనే రాష్ట్రానికి వెయ్యి నూతన బస్సులు రానున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఉచిత గ్యాస్ పథకం, "తల్లికి వందనం" పథకం కింద 69 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లను జమ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఉగాది నాటికి ఒక లక్ష ఇళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 2029 నాటికి 18 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలకు అందజేయనున్నట్లు చెప్పారు.

మహిళల రాజకీయ సాధికారతకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, 2029 నాటికి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా జనాభా వృద్ధిని ప్రోత్సహించేందుకు మరో బిడ్డకు జన్మనిస్తే రూ.25 వేల ప్రోత్సాహక బహుమతి అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసినట్లు మంత్రి తెలిపారు.

**మహిళలకు సన్మానం చేసిన మంత్రి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను మంత్రి అచ్చెన్నాయుడు శాలువాలు, గుర్తింపు చిహ్నాలతో సన్మానించారు. మహిళలు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు.

**సబ్సిడీపై ఉపకరణాల పంపిణీ :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పలువురు లబ్ధిదారులకు సబ్సిడీపై ఉపకరణాలను పంపిణీ చేశారు. రైతులు, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందే వారికి ఇలాంటి పథకాలు ఆర్థికంగా ఎంతో సహాయపడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ఈ సందర్భంగా వివరించారు.

కార్యక్రమంలో భాగంగా ఐదుగురు ఉత్తమ మహిళా ఎంట్రప్రెన్యూర్లను వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్మానించారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక బలాన్ని అందించేందుకు రూ. 10,100 కోట్ల మెగా చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మహిళల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని మహిళా శక్తికి ఆయన అభినందనలు తెలిపారు. "స్వస్థ నారి – సశక్త పరివార్" అనే భావనతో మహిళల ఆరోగ్యం, సాధికారత కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

# జనసేనపార్టీలో క్రియాశీలకంగా బేతంచర్ల



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** ప్రముఖ వ్యాపారవేత్త బేతంచర్ల శ్రీనివాస్ నాయుడు జనసేనపార్టిలో తిరిగి క్రియాశీలకపాత్ర పోషించాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి పేర్కొన్నారు. ఆదివారం రామ్ తాళ్లూరిని బేతంచెర్ల శ్రీనివాస్ నాయుడు మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామ్ తాళ్లూరి మాట్లాడుతూ జనసేనపార్టి పటిష్టతకు గతంలో పనిచేసిన బేతంచర్ల తిరిగి పార్టీలో క్రియాశీలకం కావటం శుభపరిణామన్నారు. జనసేనపార్టీ బలోపేతంలో ఆయన చురుకుగా పనిచేసి పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

## మహిళల కోసం 3 లక్షల ఇళ్లు ...

# ఉగాదికి మరో లక్ష గృహ ప్రవేశాలు

(మొదటి పేజీ తరువాయి)



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళలను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల గొప్పతనాన్ని కొనియాడారు, ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.

స్త్రీ లేకుండా సృష్టి లేదు, జీవం లేదు, ప్రపంచాన్ని ఊహించలేమని మంత్రి తెలిపారు. మహిళా దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తుచేసుకునే రోజు అని అన్నారు.

మహిళలు కుటుంబ నిర్మాణంలోనే కాకుండా దేశ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మంత్రి తెలిపారు.

మహిళలకు ఆస్తి హక్కు కల్పించి ఆత్మగౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలు, విద్యా మరియు ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని చెప్పారు.

మహిళలను కుటుంబ పరిమితుల్లో మాత్రమే కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చూడాలనే దూరదృష్టి గల నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే మహిళా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం రుణ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. "తల్లికి వందనం" పథకం ద్వారా 67 లక్షల తల్లులకు రూ.10 వేల కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు.

ఎన్నికల హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడంతో ఇప్పటికే 45 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందినట్లు తెలిపారు.

వంటింటి భారాన్ని తగ్గించేందుకు 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించినట్లు చెప్పారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ 5 వేల మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా అప్గ్రేడ్ చేసినట్లు వివరించారు. ఇంటి కోసం కలలు కనే మహిళలకు ఇప్పటికే 3 లక్షల ఇళ్లు అందించినట్లు తెలిపారు. రాబోయే ఉగాది నాటికి మరో లక్ష గృహ ప్రవేశాలు జరగనున్నాయని చెప్పారు. మహిళల ఉపాధి కోసం లక్ష కుట్టు మిషన్ల పంపిణీకి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

మహిళలపై నేరాలను తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, మహిళల భద్రత, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలను గౌరవించి వారి స్వప్నాలకు రెక్కలు కట్టాలని, ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆడపిల్లల వివాహాల కోసం 'షాదీ ముబారక్'

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్నారు. విద్య లేనివాడు ప్రపంచంలో అవకాశాలను సద్వినియోగం చేసుకోలేడని, ప్రతి కుటుంబం పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల చదువును ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినప్పటికీ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువతిలో చాలా మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు. వివాహం అయిన తర్వాత కూడా పిల్లలను చూసుకుంటూ చదువు కొనసాగిస్తూ పరీక్షలకు హాజరవుతున్న మహిళల పట్టుదల అభినందనీయం అన్నారు. గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన డీఎస్సీ పరీక్షలను మళ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ ప్రారంభం కావడం వల్ల యువతకు మంచి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. ఇటీవల నిర్వహించిన పరీక్షలకు హాజరైన అభ్యర్థుల్లో మహిళలు అధిక శాతం ఉండటం మహిళల చైతన్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం దేశంలో జనన రేటు తగ్గిపోతున్న నేపథ్యంలో మానవ వనరుల అభివృద్ధి ఎంతో కీలకమని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. యువత సంఖ్య పెరిగితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, సమతుల్య జనాభా దేశ అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందిస్తోందని ఆయన తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను నిలబెట్టడమే




కాకుండా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఒక ముస్లిం మహిళ తన కృషితో సంవత్సరానికి దాదాపు రూ. 36 లక్షల ఆదాయం సంపాదిస్తూ వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఉదాహరణను మంత్రి ప్రస్తావించారు. ఇలాంటి మహిళలు సమాజానికి ప్రేరణగా నిలుస్తారని, వారిని ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆడపిల్లల వివాహాల కోసం 'షాదీ ముబారక్' వంటి పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి వివరించారు. మహిళల సంక్షేమం, భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం నిర్మాణ రంగం సహా అనేక ఉపాధి రంగాల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు ఎక్కువగా పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఒక ఇంటి నిర్మాణంలోనే అనేక రకాల పనులు ఉంటాయని, వాటిని నేర్చుకుంటే స్థానిక యువతకు మంచి ఆదాయం లభిస్తుందని సూచించారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

**మహిళల పురోగతే నిజమైన అభివృద్ధి - రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని మహిళలందరికీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన చారిత్రక నిర్ణయం తీసుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. లి మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం కార్యక్రమం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాల ద్వారా మహిళలకు ఉపశమనం కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే మహిళలు వ్యవసాయం, వ్యాపారం, స్వయం ఉపాధి వంటి అనేక రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదుగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు తమలోని ప్రతిభను వెలికి తీసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. అంతకుముందు మంత్రులు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి లీలావతి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మెప్మా పీడీ వెంకట దాసు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పట్రా నాయుళ్ల కళ్యాణమండపం ప్రారంభోత్సవానికి విచ్చేసిన పట్రా కులస్తులుకు ధన్యవాదాలు



**బ్రహ్మంగారి మఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** మండల కేంద్రంలోని తెలుగంగ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన పట్రా నాయుళ్ల అన్నదాన సదనం కళ్యాణ మండపానికి ప్రారంభోత్సవానికి రాష్ట్రాల నలుమూలల నుంచి విచ్చేసిన పట్రా కులస్తులు ఆత్మీయ బంధువులకు ధన్యవాదములు తెలుపుతూ మన కులంలో ఐక్యత ఇలాగే కొనసాగాలని టి పి కే ఆటోమొబైల్స్ మరియు సన్రైజ్ కె ఎఫ్ అధినేత తిప్పన పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్రా కులస్తులు అందరూ పాల్గొని . అలాగే బ్రహ్మంగారిమఠం ప్రాంగణం నుంచి సత్రం వరకు భారీ ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న ఏకైక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మాతృత్వం లేకుంటే సృష్టి లేదని అన్నారు. మహిళలకు హక్కులు, చట్టాలు కల్పించిన గొప్ప సంస్కృతి మన సమాజానిదని పేర్కొన్నారు. మహిళలు పురుషులకంటే రెండు అడుగులు ముందే ఉంటారని, స్త్రీ అనే పదంలోనే ఆమెకు కిరీటం ఉందని వ్యాఖ్యానించారు. భూమిని కూడా భారతమాతగా పిలుస్తామని గుర్తు చేశారు. వంద తప్పులు చేసిన మహిళను ఒక పువ్వుతో కొట్టినా అది తప్పే అవుతుందని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళలకు గుర్తింపు ఇచ్చి వారిని ముందుకు తీసుకువెళ్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందని అన్నారు. సమాజంలో మహిళలను కాపాడే బాధ్యత పురుషులదేనని పేర్కొన్నారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టే శక్తి మహిళలేనని, ముఖ్యంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులు తమ కష్టంతో సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సేవలను గుర్తించి సన్మానించడం గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు.

మహిళల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సమాజంలో మహిళలకు మరింత గౌరవం, ప్రాధాన్యం కల్పించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, ఎన్టీఆర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మజ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శులు బొడ్డు నాగలక్ష్మి, చిగురుపాటి లక్ష్మి, శిరీష, స్వరూప పాల్గొన్నారు. అలాగే జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, వల్లూరు గంగాధర్ తదితరులు హాజరయ్యారు. పనతల సురేష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు, మోమెంటోలు అందజేశారు.

# శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరుణాల



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరంలోని శ్రీనివాసరావు పేటలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి వారి 31వ తిరుణాల మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసాదాల వితరణ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా భక్తులకు ప్రసాదాలు వడ్డించారు.

లిసందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... లి శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను పెంచుతాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంప్రదాయాలు, సంస్కృతిని తరతరాలకు చేరవేసే గొప్ప వేదికలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని తల్లిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థులకు చేయూతగా కాకాని ఆశయ సాధన సమితి

### సంస్థ సేవలు ప్రశంసనీయం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**జి.కొండూరు, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంలో భాగంగా జి.కొండూరు మండలం, కుంటముక్కల డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు అందించేందుకు కాకాని ఆశయ సాధన సమితి సిద్ధం చేసిన పరుపులను కలెక్టర్ లక్ష్మీశ చేతులమీదుగా శనివారం విద్యార్థులకు అందజేశారు. సేవా భావంతో కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ ముందుకు వచ్చి హాస్టల్ విద్యార్థులకు అవసరమైన పరుపులను అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇలాంటి సంస్థలు భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు. జిల్లాలో పీ4 కార్యక్రమం విజయవంతంగా అమలవుతోందని, మార్గదర్శులు.. బంగారు కుటుంబాలను అన్ని విధాలా ఎదిగేలా చేసేందుకు చేయూతనిస్తున్నారని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనలో సమాజంలోని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డా. కాకాని తరుణ్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు బాలికా విద్యపై ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల సాధనలో ప్రతిఒక్కరం సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

## ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

### ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

### చిత్తూరులో జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశం




**చిత్తూరు, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ (డివిఎంసి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి పాల్గొన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పలు సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలను చూపడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు ఎంపీ మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అధికారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

### ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

### ఘనంగా వేము కళాశాల 18వ వార్షికోత్సవం




**పూతలపట్టు, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

పి.కొత్తకోట సమీపంలోని వేము కళాశాలలో 18వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవాలని సూచించారు. వేము కళాశాల యాజమాన్యం విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుందని అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి, తల్లిదండ్రులకు ఉపయోగపడే విధంగా ఎదగాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ శ్యాప్ చైర్మన్ ఎ. రవి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల అవగాహన పెంచుకుని అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాభివృద్ధికి విశేష సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడాకారుల కోటా ద్వారా విద్యార్థులను చేర్చుకుని వారికి విద్యను అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. వేము కళాశాల అధినేత చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొని మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినీ నటి అర్చన అయ్యర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కిలారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నేహాప్తి సేవలు అభినందనీయం

- ట్రస్టు సేవలను ప్రశంసించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆరోగ్య శిబిరం
- విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాల పంపిణీ



**విజయవాడ, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా భావంతో స్నేహాప్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీ4 కార్యక్రమం కింద మహిళలకు ఆరోగ్య శిబిరం, విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ ఎస్ఎంసీ ఆసుపత్రి వైద్యుల సహకారంతో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. విజయవాడ పటమటలోని స్నేహాప్తి ట్రస్టు కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు, దివ్యాంగుల సంక్షేమానికి స్నేహాప్తి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. సమాజంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మరింత విస్తరించాలని ట్రస్ట్ సభ్యులను ఆయన ప్రోత్సహించారు. దకార్యక్రమంలో విభిన్నప్రతి భావంతులు, ట్రాన్స్‌జెండర్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వాడ్రేవు కామరాజు, అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. అక్కినేని మణి, ఎస్ఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆషా ప్రవీణ్ సయ్యద్, మహిళా పారిశ్రామికవేత్త నసీమా ఉన్నీసా పాల్గొని మహిళల సాధికారతకు, ఆరోగ్య సంరక్షణకు విలువైన సూచనలు అందించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకున్నారు. ఇటువంటి కార్యక్రమాలు మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే కాకుండా సమాజంలో సేవా భావాన్ని మరింత బలపరుస్తాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్నేహాప్తి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వి.భారతీదేవి, సహ వ్యవస్థాపకులు టి.మాధురి, స్నేహాప్తి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశీ గోవుల పాల ఉత్పత్తులతో మెరుగైన ఆదాయం

- ఏ2 పాలు, నెయ్యిపై అవగాహన పెంపొందించుకోవాలి
- స్వయం సహాయక సంఘాల మహిళలతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



**ఇబ్రహీంపట్నం, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

దేశీయ గోవుల నుంచి ఉత్పత్తి అయ్యే ఏ2 పాలు, నెయ్యి ద్వారా పాడి రైతులు మంచి ఆదాయాన్ని పొందవచ్చని .. పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలు వీటిపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో శనివారం గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏ2 పాలు, నెయ్యిపై వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశీ జాతి ఆవుల నుంచి వచ్చే ఏ2 పాలు, వాటితో తయారు చేసే నెయ్యి, పెరుగు వంటి పాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని చెప్పారు. వీటి వినియోగం ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రైతులకు అధిక ధర లభించే అవకాశం ఉందని వివరించారు. దేశీ జాతి ఆవుల పెంపకంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని, పశువుల పోషణ, సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు అందించే సాంకేతిక సూచనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా వత్సవాయి మండలం, కంభంపాడులో సాహివాల్, గిర్, పుంగనూరు, ఒంగోలు తదితర దేశీ జాతులకు చెందిన ఆవులను పోషిస్తూ విజయవంతంగా ప్రీమియర్ క్వాలిటీ ఏ2 నెయ్యి తయారుచేస్తూ మార్కెటింగ్ చేస్తున్న చేకూరి రమేష్‌బాబు తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- పదవ తరగతి విద్యార్థులకు

కెరీర్ మార్గదర్శకంపై అవగాహన కార్యక్రమం

**ఆగిరిపల్లి, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నూజివీడు సీడ్స్ లిమిటెడ్ చైర్మన్ మండవ ప్రభాకర్ రావు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సారధి ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి. జెస్సి ఐవన్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో, పరీక్షల అనంతరం లభించే వివిధ విద్యా అవకాశాలపై వివరించారు. పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ, వివిధ డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, పారామెడికల్ వంటి రంగాలలో విద్యను అభ్యసించి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మండవ ఫౌండేషన్ పి––4 కోఆర్డినేటర్ బి. సుబ్బారావు మాట్లాడుతూ పి––4 పథకం ద్వారా ప్రభుత్వం పేద వర్గాలకు అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి. పుష్పలత, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బి.వి.ఎస్. లక్ష్మి, పి––4 ఎగ్జిక్యూటివ్ మండవ వెంకటేశ్వరరావు, తాడి శీను, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఎక్స్‌ఆఫీషియో సభ్యుడు జె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మైలవరం, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**

స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐ సి సి సహేలి గర్ల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం – 2026 సంబ రాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎన్ టి టి పి ఎస్, సూపెరెంటెండింగ్ ఇంజనీర్ పి.అనురాధ , ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ముగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత మహిళలకు గౌరవం, గుర్తింపు మరియు సామాజిక, ఆర్థిక అభివృద్ధిని పెంపొందిస్తాయని తెలిపారు . వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఏ విషయంలో అయినా మానసిక వత్తిడిని తగ్గించుకొని ధైర్యంగా ముందుకు సాగిపోవాలని తెలిపారు. డాక్టర్ ఓ.రమాదేవి, ప్రిసైడింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ మహిళలకు సాధికారతతోపాటు, సమానత్వం, అన్ని రంగాలలో అభివృద్ధి, విద్య ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో ప్రతిభ కనపరచిన మహిళా అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థినులకు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ రెడ్డి, ముఖ్య అతిథి మరియు ప్రిసైడింగ్ ఆఫీసర్ బహుమతులు ప్రధానం చేసారు మరియు ఈ కార్యక్రమంలో 950 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, కోఆర్డినేటర్స్, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ జి.తబిత, ఎస్.కె. రజీన నిర్వహించారు.

# జనసేన పార్టీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుర్రం రఘురామ్ చౌదరి

**చిత్తూరు, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్)**



చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం జి.గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సిద్దార్థ్ ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ అధినేత గుర్రం రఘురామ్ చౌదరి తన సహచరులతో జనసేన పార్టీ ఎం ఎల్ సి కొణిదెల నాగబాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళురి సమక్షంలో హైదరాబాద్ నగరంలోని ఆయన కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. కొణిదెల నాగబాబు, శ్రీ రామ్ తాళ్ళురి రఘురాం చౌదరి కి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. తదనంతరం నాగబాబు, శ్రీ రామ్ తాళ్ళురి మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు,విధి విధానాల గురించి వివరంగా చర్చించారు,జనసేన కార్యకర్తలు, జనసేన నాయకులు,జనసైనికులు అందరితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం గుర్రం రఘురాం చౌదరి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, జనసేన పార్టీ విధి విధానాలకు కట్టుబడి నిరంతరం ఎలాంటి శక్తివంచన లేకుండా, సమిష్టిగా కృషి చేస్తామని,పూతలపట్టు నియోజకవర్గం మరియు చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో తన శక్తి మేర జనసేన పార్టీ బలోపేతం కొరకు, నిరవధిక కార్యక్రమాల ద్వారా,జనసేన నాయకులు, జనసైనికులు,జనసేన కార్యకర్తల అందరితో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ కి,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్ళురి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్టేట్ ఐటీ కోఆర్డినేటర్ ఉయ్యాల శ్రీనివాస్,చిత్తూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శి ఏపీ శివయ్య, చిరంజీవి యువత అధ్యక్షులు పూల ప్రభాకర్,చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో,యాదమరి మండల అధ్యక్షులు కుమార్,తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఏఎస్ ఉదయ్ కుమార్,బంగారుపాల్యం మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,ఆవుల శాంతి మూర్తి,కిరణ్, పీఏసీఎస్ అధ్యక్షులు ప్రభాకర్,పూల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.దాదాపు రెండు దశాబ్దాలుగా మామిడి గుజ్జు పరిశ్రమ ద్వారా పూతలపట్టు నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా,వివిధ ప్రాంతాలలో రైతులకి అందుబాటులో ఉంటూ కీలకంగా వ్యవహరించిన శ్రీ రఘురాం చౌదరి ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం హర్షణీయమని స్థానిక ప్రజలు, నాయకులు,రైతులు,వారి శ్రేయోభిలాషులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచి వ్యక్తిత్వం కలిగిన రఘురాం చౌదరి లాంటి నాయకులు సమాజానికి అవసరమని తెలిపారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**కలెక్టర్ ఇలా త్రిపాఠి 2 కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే,మేయర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు.కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2 కే రన్ కొనసాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని



అధికారులకు సూచించారు.అంకిత భావం,చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు,సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని,అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు.నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు.వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా,14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా,వారి న్యాయమైన కోర్కెలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ..ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని,అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,డిప్యూటీ కమిషనర్ రవి బాబు,తహసీల్దార్ విజయ్ కాంత్ రావు,ఆయా డివిజన్ల కార్పొరేటర్లు,మెప్మా,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలనతోనే గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**వార్డు సభ్యులతో కలిసి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న సర్పంచ్**




షాద్నగర్ నియోజకవర్గం మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనతో గ్రామాలు అభివృద్ధితోపాటు అందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. శనివారం కొత్తూరు మండలంలోని మక్తగూడలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాల ప్రగతి ప్రణాళిక



కార్యక్రమంలో మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు పాల్గొని పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారాలు వేరు చేయడం పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపారణతో ఎన్నడలేని విధంగా గ్రామాలు అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రావలిలా, వార్డ్ సభ్యులు చందర్, యశోద, రజిత,లావణ్య, ఉపాధ్యాయలు సత్యం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



(జర్నలిస్ట్ ఫైల్) వికారాబాద్ మార్చి 08 : మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసిన వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డివికారాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం 10వ, 17వ, 23వ వార్డుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరిస్తేనే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి కూడా మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఉంటేనే రోగాలు దూరంగా ఉంటాయని, అందరూ కలిసి పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పట్టణ పరిశుభ్రతకు కృషి చేస్తున్న మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్, మాజీ కౌన్సిలర్ రెడ్యానాయక్, నాయకులు కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మెప్మా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సమాజానికి మూలస్తంభాలు: సీపీ అవినాష్ మొహంతి

**ఉప్పల్‌లో మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**




మల్కాజ్గిరి కమిషనరేట్ (జర్నలిస్ట్ ఫైల్):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ హాజరై మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. మహిళలు అపారమైన సంకల్పం, సామర్థ్యంతో ప్రతి రంగంలోనూ విశేష విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తారని ఆయన అన్నారు.భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్న ఆయన, దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో మహిళలు నాయకత్వ బాధ్యతలు చేపడుతున్నారని చెప్పారు. మహిళా పోలీసు అధికారులు తమ విధులను ధైర్యంగా, నిబద్ధతతో నిర్వర్తించాలని, వృత్తి మరియు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకోవాలని సూచించారు.మల్కాజ్‌గిరి కమిషనరేట్





పరిధిలో మహిళా సిబ్బంది లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, నేర పరిశోధన, మహిళా భద్రత వంటి విభాగాల్లో సమర్థంగా సేవలందిస్తున్నారని కమిషనర్ ప్రశంసించారు. గృహహింస, ఇతర సామాజిక సమస్యల బాధితులకు మద్దతు, కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీసులు ముఖ్యమైన సేవలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇతర అతిథి వక్తలు ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక నిర్వహణ, మనస్తత్వశాస్త్రం వంటి అంశాలపై సెమినార్లు నిర్వహించారు.మల్కాజ్‌గిరి కమిషనరేట్‌కు చెందిన సీనియర్ అధికారులు, డీసీపీలు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేలమీద నెలవంకను తలపిస్తున్న బమ్మకున్-ఉద్-దౌలా

**సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం**





రాజేంద్రనగర్, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : హైడ్రా అంటే నగర నిర్మాణం..హైడ్రా అంటే చెరువులకు రక్షణ కవచం..ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడేది హైడ్రా.ప్రజావసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములు కబ్జాల పాలవ్వకుండా కాపాడే వ్యవస్థ హైడ్రా.పర్యావరణహితమైన నగరనిర్మాణం జరగాలన్న ప్రభుత్వ లక్ష్యం దిశగా హైడ్రా అడుగులేస్తోంది.మొదటి విడత పునరుద్ధరించ తలపెట్టిన 6 చెరువుల్లో గతేడాది అంబర్‌పేటలోని బతుకమ్మకుంటకు జీవంపోస్తే..ఈ ఏడాది పాతబస్తీలోని బమ్మకున్-ఉద్-దౌలా లేక్ తో పాటు..కూకట్‌పల్లి నల్లచెరువును అందుబాటులోకి తెస్తోంది.హైడ్రా అంటే కూల్చివేతలు కాదు..నగర నిర్మాణం అనేట్టు నగరంలో రూపుదిద్దుకుంటున్న చెరువులు రుజువు చేస్తున్నాయి.నేల మీద నెలవంకను తలపించే విధంగా రూపొందించిన బమ్మకున్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఆదివారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభించనున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖలు పూర్తి చేశాయి.2 వేల మందికి పైగా కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేశారు.సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.చెరువు చరిత్రను చెబుతూ తయారు చేసిన ఏవీ ప్రదర్శనకు వెసులుబాటుగా డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.మరుగునపడిన చరిత్రకు జీవం.. బమ్మకున్-ఉద్-దౌలా చారిత్రక చెరువు.1770లో ఈ చెరువును నిజాం పాలనలో నిర్మించారు.250 ఏళ్ల క్రితం ఈ చెరువును నిర్మించారు.ఒకప్పుడు 104 ఎకరాలకు పైగా ఉండేదని చరిత్ర చెబుతోంది.ఈ చెరువు చరిత్రను పరిశీలిస్తే..నిజాం పాలనలో అప్పటి ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ మీర్ మూస ఖాన్ రుకన్ ఉద్ దౌల బహదూర్ దీనిని నిర్మించారు. ఆ కాలంలో హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరత ఎక్కువగా ఉండేది.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రుక్న్-ఉద్-దౌలా తన సొంత నిధులతో ఈ చెరువును నిర్మించారు.నిజాం నవాబులు ఈ చెరువులో వనమూలికల బెరడులు,కొమ్మలు వేసి..చెరువు కింద తవ్విన ఊట బావిలో నీటిని వాడేవారని..ఔషధ గుణాలుండేవి అని..చరిత్రకారులు చెబుతున్నారు.ఈ చెరువు వద్ద మొహర్రం సందర్భంగా జరిగే కార్యక్రమాల కోసం ఒక అషూర్‌ఖానాను కూడా నిర్మించారు.అన్ని మతాలు,వర్గాల ప్రజలు ఈ చెరువు నీటిని ఉపయోగించుకోవచ్చని ఆయన ప్రకటించారు.దీంతో ఈ చెరువు హైదరాబాద్ నగర ప్రజలకు ముఖ్యమైన నీటి వనరుగా నిలిచింది.కాలక్రమంలో ఆక్రమణలకు గురై నాలుగున్నర ఎకరాలకు పరిమితమైంది.పాతబస్తీ నుంచి చెరువుల పునరుద్ధరణ చేపట్టాం.ఆక్రమణలు తొలగించి 17.50 ఎకరాలకు విస్తరించాం.ఈ చెరువు ఎంతో సుందరంగా తయారయ్యింది.నేల మీద నెలవంకను తలపిస్తోంది.హైడ్రా పనితనానికి నిదర్శనం.. 250 ఏళ్ల చరిత్ర ఉన్న బమ్మకున్-ఉద్-దౌలా చెరువు కబ్జాలపాలవుతుంటే చాలా బాధ పడ్డాం..ఇప్పుడు చెరువును హైడ్రా పునరుద్ధరించిన తీరును చూస్తే ఎంతో ముచ్చటేస్తోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.హైడ్రా పనితనానికి నిదర్శనంగా ఈ చెరువు నిలుస్తుందని కొనియాడారు.ఆదివారం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంలో పెద్దయెత్తున పాల్గొనడానికి సిద్ధమయ్యారు.భారీగా తరలివచ్చి సీఎంకు స్వాగతం పలుకుతామని చెబుతున్నారు.ఈ ఏర్పాట్లను హైడ్రా అదనపు కమిషనర్ ఆర్ సుదర్శన్,హైడ్రా ఏసీపీలు తిరుమల్,ఉమామహేశ్వర రావు పరిశీలించారు.చెరువు అభివృద్ధిని చూసి..హైడ్రా అధికారులను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అభినందించారు.ఆదివారం జరగనున్న కార్యక్రమాలను అధికారులతో సమీక్షించారు.

## మహిళలకు సమాన అవకాశాలు అవసరం

**శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత**




హైదరాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) : జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ వేంకటేశ్వర విద్యా సంస్థల ముఖ్య సలహాదారు పమ్మి సునీత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణగూడ లోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లంకా భవానీ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పమ్మి సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మహిళల్లో ప్రతిభావంతులైన వారు చాలా ఉన్నారని, వారికి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలిసన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారతతోనే వారి సమస్యలు పరిష్కారం కాగలవని, స్త్రీలు శక్తివంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. మహిళలు




అబలలు కాదని వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్న మహిళలను నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే కుటుంబంతో పాటు రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక జీవన విధానంలో మహిళలకు బాధ్యతలు పెరుగుతున్నాయని, మహిళలను అర్థం చేసుకుని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పలువురు మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు. గీతా ప్రకాష్ నాయుడు, పి.శిరీష, మట్టే వినోద, భారతి కల్యాణ్ దుర్గ, గీత, జి. వేంకటేశ్వర్లు, కేశిరాజు కామేష్, తదితరులు పాల్గొన్నారు.


## పంజా విసిరిన ఏసీబీ

**తహసీల్దార్ శ్రవణ్ ఇంట్లో ఏసిబి సోదాలు**




కరీంనగర్, (జర్నలిస్ట్ ఫైల్) : ఏసీబీ అధికారులు తహసీల్దార్ శ్రవణ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. కరీంనగర్ లోని గజ్వేల్ తహసీల్దార్ కమటం శ్రవణ్ ఇండ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు.నగరంలోని మహారాజా బార్ అండ్ రెస్టారెంట్ వెనుక ఉన్న ఇంటితో పాటు ఆర్టీసీ కాలనీలో రెండు చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.దీంతో పాటు శ్రవణ్ కుమార్ తండ్రి ఇంటి వద్ద లక్ష్మీనగర్ లోని సోదరి ఇంట్లో సైతం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.భారీగా నగదు, బంగారం సీజ్ చేసినట్లు సమాచారం. సోదాకు వచ్చే ముందు సమాచారం అందుకొన్న తహసీల్దారు శ్రావణ్ హిందూపూర్ కాలనీలోని తన ఇంటినుండి ఒక బ్యాగును కిందకు విసిరేసినట్లు తెలుస్తుంది. బ్యాగులో భారీగా నగదు పట్టుబడినట్లు సమాచారం.

## గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి టీకా ఇప్పించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు 14 సంవత్సరముల బాలికలందరికి సర్వైకల్ క్యాన్సర్ నివారణకై హెచ్ పి వి టీకాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లాలోని వైద్యాధికారులు,పిహెచ్ స్సి పర్యవేక్షణ అధికారులు,వైద్య సిబ్బందికి జూమ్ మీటింగ్ ద్వారా హెచ్పీవీ వ్యాక్సినేషన్,ఇతర జాతియ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ హెచ్ పి వి అనేది హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇది పునరుత్పత్తి మార్గం యొక్క సాధారణ సంక్రమణ అని అంటారు.గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నకు ప్రధాన కారణం ఈ హెచ్ పి వి వైరస్ అవుతున్నది.దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ చేతుల మీదుగా ఫిబ్రవరి 28 రోజున ఇది ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా రాష్ట్రంలో కూడా అదే రోజు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేత ప్రారంభిశించడం జరిగిందన్నారు.భారతదేశ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ అయినందున దీనిని అరికట్టడానికి హెచ్ పి వి టీకాలు వేయడం జరుగుచున్నది.హెచ్పీవీ టీకాలు వేయడం,క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ కొత్త కేసులను,మరణాలను తగ్గించవచ్చు అన్నారు.జిల్లాలో 14 సంవత్సరాల వయస్సున్న బాలికలు మొత్తం 12363 ఉన్నారని వీరందరికీ మొదటగా మార్చి 8 నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి,సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవ్వడం జరుగుతుందని తరువాత అన్ని పీహెచ్సీలలో ప్రారంభమవుతుందన్నారు.కావున జిల్లా ప్రజలందరూ ఇది కొత్త వ్యాక్సిన్ కాదని ఇది 2006 సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.అదేవిధంగా హెచ్ పి వి వ్యాక్సిన్ గార్డసిల్-4 చాలా ఖరీదైందని సుమారు ఐదు వేల నుండి ఆరు వేయిల రూపాయలు విలువ చేసే హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రభుత్వ హాయంలో అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున జిల్లా ప్రజలు సంతానం కలగదని,గర్భస్రావాలు అవుతాయని,పుట్టుకతో వచ్చే లోపాలకు కారణమవుతుందని,ఎటువంటి అపోహలకు గురీ కావద్దని,ఇది చాలా సురక్షితమైన టీకా అని అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిల అందరికీ అంటే 7మార్చి 2011 నుండి 8 మార్చి 2012 మధ్యలో పుట్టిన అమ్మాయిలకు ఇప్పించాలన్నారు.100% అర్హులైన అమ్మాయిలందరికీ హెచ్ పి వి టీకా ఇచ్చేలా వైద్యాధికారులు,పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ సమత,డాక్టర్ అశ్విని,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్వేత,డాక్టర్ వెంకన్న,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ శ్రావ్య,డి పి ఓ విశాల,డి హెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,ఫార్మసీ అధికారి నారాయణ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు ఘన సన్మానం

**మహిళల సేవలు అభినందనీయం ఏసీపీ ఎం.రమేష్**




మంథని / గోదావరిఖని, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, వారు ఏ రంగంలోనైనా గొప్ప



విజయాలు సాధించగలరని అన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో హక్కులు ఉన్నాయని తెలిపారు.మహిళా అధికారులు తమ పూర్తి శక్తి, సామర్థ్యాలతో విధులు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. పురుషుల కంటే మహిళల్లో నిబద్ధత ఎక్కువగా ఉంటుందని, పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా సేవలందిస్తున్నారని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ విధులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, రైటర్, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్, పాఠశాలలు మరియు కళాశాలల్లో షీ టీమ్స్ ద్వారా సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమాలు, ముఖ్యమైన బందోబస్త్ బాధ్యతలను మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది సమర్థంగా నిర్వహిస్తున్నారని అన్నారు. గృహహింస, వైవాహిక వివాదాల వంటి కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ అందిస్తూ మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.మహిళలు పలు రంగాల్లో సాధిస్తున్న విజయాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్న ఏసీపీ, మహిళా అధికారులు ధైర్యంగా ఉండి తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగారం గ్రామంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభం దేవేందర్ నాయక్



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 08 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగిందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో క్లీన్ చేయడం రోడ్లు క్లీన్ చేయడం పిచ్చి మొక్కలు లాంటివి తీసివేయడం కార్యక్రమాలు చేశామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ మహేందర్ వార్డు మెంబర్ ఎం రవి, లావణ్య రాజు, దేవా సెక్రెటరీ నవీన్ యాదవ్ శివకుమార్ టీచర్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేయడం జరిగింది

## -ఏపీ ఈఏ కాన్ఫరెన్స్ కు హాజరైన కే యం డి సి అధ్యాపకురాలు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సోషల్ సైన్స్ విభాగంలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.కె.ఆషా బేగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం లో జరుగుతున్న ఎక్స్ ఎల్ ఐఐ ఆంధ్రప్రదేశ్ ఎకానమిక్ అసోసియేషన్ (ఏపిఈఏ ). కాన్ఫరెన్స్ కు హాజరై ఎంపవర్మెంట్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ త్రూ డిజిటల్ లిటరసీ, కెపాబిలిటీ బిల్డింగ్స్ ఫర్ వికసిత్ భారత్ 2047' అనే అంశంపై రీసెర్చ్ పేపర్ ను ప్రజెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కె.ఆషాబేగంను కళాశాల సెక్రటరీ కోట అప్పిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి. రమణారావు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బందెల ధర్మపురి(చింటు)నియామకం.

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం**



మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : సిరికొండ మండలకేంద్రంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఆధ్వర్యంలో సిరికొండ మండలం ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా సిరికొండ గ్రామనికి చెందిన బందెల ధర్మపురిని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను ఏర్పరిచిన దినేష్ కులచారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మరియు మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతు పార్టీ బలోపేతనికి కృషి చేయలని సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతను గుర్తించి నిబద్ధతతో పని చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతులకు మేలు చేస్తాయి.

**వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ సుజాత. మండల వ్యవసాయ అధికారి రవినాథ్.**



ఇబ్రహీంపట్నం మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : యాచారం మండలం లో గ్రామాల వార్డు సభ్యులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ శాఖ, ఆత్మ వారి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు అమలు చేస్తున్న పథకాల పై అవగాహన శిక్షణ కార్యక్రమం జరిగిందిఈ అవగాహన కార్యక్రమం లో, మట్టి నమూనాల సేకరణ & పరీక్ష ఫలితాలపై, విత్తనాల ఎంపిక, ఎరువులు వాడే విధానం లు, ఎరువుల యాప్ గురించి, పంటమార్పిడి పద్ధతులు, ప్రకృతి వ్యవసాయ విధానంలు, రైతు భరోసా, రైతు భీమా, పి ఎం కిసాన్, రైతు రిజిస్ట్రేషన్, కపాస్ కిసాన్ యాప్ గురించి, కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయ యంత్రాలు సబ్సిడీ గురించి, ఎఫ్ పి ఓ లు పంట రుణాలు గురించి, ఎన్నుకొన్న వాలంటీర్ చేసే పంట నమోదు గురించి, వివిధ వ్యవసాయ వివరాల గురించి వివరించడం జరిగింది.ఈ కారక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు. సుజాత,మండల వ్యవసాయ శాఖ ఆత్మ సిబ్బంది, వార్డు సభ్యులు, రైతులు, మండల స్థాయి అధికారులు, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కెఎల్ఆర్ ను కలిసిన శ్రీనగర్ రెవెన్యూ రైతులు

**గత బిఆర్ఎస్ నిర్లక్ష్యం కారణంగా ఆగిన ప్లాట్లు**

**భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామన్న కిచ్చెన్న**



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 08 : పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మంకాల్ డివిజన్ 192 సర్వేనంబర్, శ్రీనగర్ రెవెన్యూ పరిధిలో భూములు కోల్పోయిన దళితులు, రైతులు కిచ్చెన్నని కలిశారు.2005లో లావణ్య పట్టా భూములను 184 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. రూ.20లక్షలు పరిహారాన్ని వెంటనే అందించారు. కానీ 300 గజాల ప్లాట్లను ఇంకా ఇవ్వలేదని లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు.వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడిన కేఎల్ఆర్.. వీలైనంత త్వరగా భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంకాల్, తుక్కుగూడ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : విరూపాక ప్రణవి రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గ మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : సిద్ధిపేట జిల్లా, కుకునూర్ పల్లి మండలం నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని విరూపాక ప్రణవి రెడ్డి అన్నారు. చిన్న గ్రామంలో జన్మించిన ఆమె తన జీవిత ప్రయాణాన్ని ఉపాధ్యాయురాలిగా ప్రారంభించారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపాధ్యాయురాలిగా ఎంతో నిబద్ధతతో సేవలు అందించారు. తరువాత తన భర్త విరూపాక శ్రీనివాస్ రెడ్డి ఆశయాలకు తోడుగా రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవలో భాగమయ్యారు. ఎర్రవల్లి ఎంపిటీసీగా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. అదేవిధంగా మహిళా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలిగా మహిళల సమస్యలను ముందుకు తీసుకువచ్చి వారి హక్కుల కోసం గొంతు వినిపిస్తున్నారు. రెడ్డి సమాజ ఐకమత్యం కోసం, రెడ్డి సంఘ శ్రేయస్సు కోసం కూడా ఆమె నిరంతరం కృషి చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో గ్రామ ప్రజలకు కూరగాయలు పంచడం, మాస్కులు పంపిణీ చేయడం, సానిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచారు. సమాజ సేవే తన జీవిత లక్ష్యమని భావిస్తూ మహిళల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తానని ఆమె తెలిపారు. ఆమె చేసిన సేవలను గుర్తించి "ఆదర్శనంది" అవార్డుతో సత్కరించారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి సమాజ సేవలో పాల్గొంటే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో పడిపోయిన కోడిగుడ్ల ధరలు

**- ఒక గుడ్డు ధర రూ.3.50 పైసలే**



హైదరాబాద్, అమరావతి, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్): కోడిగుడ్డు ధరలు ఒక్కసారిగా పడిపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది.మొన్నటిదాకా పెరిగిన ధరలు ఇప్పుడు హాఫ్ రేటుకు పడిపోతుండటంతో పౌల్ట్రీ యజమానులు ఆందోళన అంతా ఇంతా కాదు.అమెరికా-ఇజ్రాయెల్ వర్సెస్ ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు పౌల్ట్రీ రంగంపై తీవ్ర ప్రభావాన్ని కబనరుస్తున్నాయి. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా అంతర్జాతీయ రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.ప్రధానం గా మిడిల్ ఈస్ట్ (మధ్య ప్రాచ్యం) దేశాలకు జరిగే ఎగుమతులు పూర్తిగా నిలిచిపోవడంతో దేశీయంగా కోడిగుడ్ల నిల్వలు భారీగా పేరుకు పోయాయి. దీని ప్రభావంతో గుడ్ల ధరలు దారుణంగా పడిపోయి పౌల్ట్రీ రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారు.ఈ సంక్షోభం కారణంగా పౌల్ట్రీ రంగానికి రోజుకు దాదాపు రూ. 5 కోట్ల మేర నష్టం వాటిల్లుతున్నట్లు మార్కెట్ వర్గాల అంచనాగా ఉంది.సాధారణంగా ఎగుమతులు సాఫీగా సాగే సమయంలో గుడ్డు ధర ఆశాజనకంగానే ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఒక్కో గుడ్డు ధరను రూ. 4.30గా నిర్ణయించినప్పటి కీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. డిమాండ్ లేకపోవడంతో స్థానిక మార్కెట్లలో ఒక్కో గుడ్డు కేవలం రూ. 3.50 మాత్రమే పలుకు తోంది. కొన్ని ప్రాంతాల్లో ధర ఇంతకంటే తక్కువగా ఉండటంతో ఉత్పత్తి వ్యయం కూడా రాక పౌల్ట్రీ రైతులు లబోదిబోమంటున్నారు. యుద్ధ మేఘా లు త్వరగా తొలగని పక్షంలో రానున్న రోజుల్లో ఎగుమతులు మరింతగా దెబ్బ తిని ధరలు ఇంకా పడిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. ఇప్పటికే వేసవి కాలం సమీపిస్తుండటం గుడ్ల వినియోగం కాస్త తగ్గే అవకాశం లేకపోలేదు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న పౌల్ట్రీ యజమాను ల్లో ఆందోళన అంతకంతకు పెరుగుతోంది. దీనిపై ప్రభుత్వాలు స్పందించి ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని, తమను ఆదుకోవా లని పౌల్ట్రీ యజమానులు కోరుతున్నారు.

## పరీక్షా సామాగ్రి అందజేసిన

**పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్**



ఖమ్మం రూరల్, (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రినిఅందించారని ప్రధానోపాధ్యాయులు దొడ్డాస్రవంతి తెలిపారు.పాఠశాల నుండి పదవతరగతి పరీక్షలకు హాజరవుతున్న ముప్పై మంది విద్యార్ధినీ విద్యార్థులకు అడిగినదే తడవుగా పరీక్షాసామాగ్రిని, గతంలో పాఠశాల గ్రంధాలయానికి కుర్చీలు సమకూర్చిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు దొడ్డా స్రవంతి తెలిపారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరలక్ష్మి, రమేష్, కృష్ణకుమారి, లక్ష్మణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## పేర్లు మార్చడం కాదు పని దినాలు కూలినీ పెంచండి.

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య డిమాండ్. కరువులో పేదలకు అండగా వున్నా ఉపాధి హామీ చట్టాన్ని పేర్లు మార్చిన. కేంద్ర బిజెపి ప్రభుత్వం చట్టాన్ని తీసివేసే కుట్రను తిప్పి కొట్టాలి.**



ఇబ్రహీంపట్నం మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : శనివారం యాచారం మండల పరిధిలో తమ్మలోని గూడా గ్రాంలో మండల అధ్యక్షులు కె జంగయ్య, సీనియర్ ననాయకులు ఎస్ జంగారెడ్డితో కలిసి పని ప్రదేశం కాడికి పోయి ఉపాధి కూలితో మాట్లాడు తున్న పి అంజయ్య గ్రామంలో కూలీలకు సరిపడ పని లేక సిఫ్టింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. పని లేక ఇబ్బంది పడుతున్నారు అందరికి ప్రతి రోజు పని కల్పించాలి ఫోటో క్యాప్చర్ ఇతర ప్రంతాల్లో కుండా పని ప్రదేశంలో తీయాలి గాంధీ పేరుతో వున్నా ఉపాధి హామీ 2005చట్టాన్ని రద్దు చేసి నూతనంగా తెచ్చిన విబి రామ్ జి 2025/197 చట్టాన్ని తేవడం అంటే రాబోయే రోజుల్లో చట్టాన్నే తీసివేసే బిజెపి చేస్తుంది కాబట్టి చట్ట రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు ఎర్రజండా పోరాటం తో 2005 వచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో సమాన పని సమాన కూలి ఆడా మగ తేడా లేకుండా వృద్ధులు వికలాంగులు నిరుద్యోగులు 100 రోజులు 100 రూపాలు చట్టం వచ్చినాక వలసలు తగ్గి పేదప్రజల ఆకలి తీర్చింది కూలీలకు దైర్యం వచ్చింది కూలీల ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడింది కూలీలపైన భూస్వాముల పెత్తనం తగ్గింది కూలీలు ఎవరిమీద ఆధారపడి పనిచేసే పరిస్థితి లేకుండా పోయింది భయంకరమైన కరోనా టైములో అన్నామో రామచంద్ర అని పనిలేక తిండి లేక ప్రజలు అల్లాడుతుంటే వారిని హక్కున చేర్చుకొని కడుపు నిన్పింది ఉపాధి హామీ చాట్టం ఇట్లాంటి చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం జిర్ణించుకోలేక కుట్రతో ఎలాగైనా చట్టాన్ని తీసివేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చాక అనేక మార్పులు చేసింది ఈ చట్టానికి 2.50 లక్షల వేల కోట్లు బడ్జెట్ అవసరం వుంటే క్రమంగా తగ్గిస్తు ఈసంవత్సరం 90 వేల కోట్లు మాత్రమే కేటాయించింది గతంలో కూలీలకు వున్నా అవకాశాలు వాటర్ బిల్లులు ప్రయాణ చార్జీలు మెడికల్ కిట్టు టెంట్లు వేసేవారు కూలిలకు వచ్చే తక్కువ కూలి కూడా నెలలు గడిచిన రావడం లేదు. 2పూటల ఫోటోలు తీయడం స్లిప్పులు ఇవ్వకపోవడం గ్రూపులు రద్దు చేయడం లాంటివి త గ్గించడం వలన పొమ్మన లేక పొగ పెట్టి పద్దతులలోబిజెపి ప్రభుత్వం చేస్తుంది.ఉపాధి పనికి పోతే మా అవసరాలు తిరడం లేదని ఇప్పడికే కూలీల సంఖ్య ఘననియంగా తగ్గి ఇతర పనులకు పోతున్న పరిస్థితి వుంది చట్టాన్ని కాపాడుకోవడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఎర్రజండా ఎప్పటికప్పుడు కూలీలకు అండగా పోరాటాలు చేస్తుంది. బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల బొజ్జలు నింపడం కోసం స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ పేరుతో వున్నా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి బిబి రామ్ జీ7 2025/197 చట్టాన్ని తీసుక వచ్చింది పూర్తిగా కేంద్ర పరిధిలో వున్నాచట్టాన్ని .రాష్ట్రల మీద 4౦% ఆర్థిక భారం మోపి క్రమంగా చట్టాన్ని పూర్తిగా తీసివేసే ప్రయత్నం జరుగుతుంది చట్టాన్ని కాపాడుకోవడం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలనీ కూలీలకు పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో కూలీలు పాల్గొన్నారు.

## - మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం : రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద



**- మీడియేటర్లు నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలి**

**- సెక్షన్ 89 సిపిసి ద్వారా కోర్టులు మీడియేషన్ కు కేసులు రిఫర్ చేయాలి**

**- ఖమ్మం న్యాయ సేవా సదన్ లో న్యాయవాదులకు నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన హైకోర్టు జడ్జిలు**



ఖమ్మం, ఖమ్మం లీగల్, (జర్నలిస్ట్ ఫైల్) : మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద తెలిపారు.రాష్ట్ర హైకోర్టు జడ్జిలు, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద, కె. శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాజగోపాల్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్. పంచాక్షరి లు శనివారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ లో న్యాయవాదుల కోసం నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ కోర్టులలో పెరిగిపోతున్న పెండింగ్ కేసుల దృష్ట్యా మీడియేషన్ ద్వారా కొన్ని సమస్యలను ఇరు పక్షాలు స్నేహ పూరిత వాతావరణంలో పరిష్కరించుకోవడం చాలా కీలకమని అన్నారు. మీడియేషన్ ద్వారా త్వరగా న్యాయం లభించడంతో పాటు ఇరు పక్షాల మధ్య ఉన్న సంబంధాలు పాడవకుండా ఉంటాయని చెప్పారు. మీడియేషన్ యాక్ట్ ద్వారా ఈ ప్రక్రియకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు. న్యాయవాదులకు మీడియేషన్ పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 40 గంటల కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మీడియేషన్ లో ఇరు పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొనాల్సి ఉంటుందని, మీడియేటర్ తప్పనిసరిగా నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలని తెలిపారు. మీడియేషన్ కు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, న్యాయబద్ధంగా ఉన్న అంశాలు న్యాయవాదులకు తెలిపేందుకు ఈ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వ్యాపార విభేదాలు, సేవలకు సంబంధించిన కేసులు, చైల్డ్ కస్టడీ, తల్లితండ్రుల మేయింటెనెన్స్ కేసుల వివాదాలు మీడియేషన్ ద్వారా వేగంగా పరిష్కరించుకునే ఆస్కారం ఉంటుందని, క్రిమినల్ కేసులు, తీవ్రమైన ఆరోపణలు ఉన్న కేసులు మీడియేషన్ చేయరాదని అన్నారు. మీడియేటర్లు చాలా ఓపికతో ఇరుపక్షాల వాదనలు పూర్తిగా విని, ఇరు పక్షాలకు విన్ విన్ పొజిషన్ ఉండే విధంగా, ఇరు పక్షాలు అంగీకరించేలా సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. సెక్షన్ 89 సిపిసి ప్రకారం మీడియేషన్ ద్వారా పరిష్కృతం అయ్యే కేసులను కోర్టులు రిఫర్ చేయాలన్నారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి కె. శరత్ మాట్లాడుతూ చిన్న, చిన్న కారణాలతో కేసులు చాలా రోజుల పాటు పెండింగ్ ఉంటున్నాయని, అటువంటి కేసులు లిటిగేషన్ పెంచకుండా మీడియేషన్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. మీడియేషన్ ఇరు వర్గాల అంగీకారంతో జరగాలని, ఏ ఒక్కరిని బెదిరించరాదని అన్నారు. రాష్ట్రంలో 10 శాతం మేరకు కేసులు మీడియేషన్ ద్వారా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ స్టేట్ సెక్రటరీ పంచాక్షరీ మాట్లాడుతూ మీడియేషన్ నిర్వహించేందుకు ఆసక్తి కల్గిన 600 మంది న్యాయవాదులకు ఇప్పటివరకు శిక్షణ అందించామని, నేడు మరో 50 మంది న్యాయవాదులకు శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాల అనుభవం గల మాస్టర్ ట్రైయినర్ లతో న్యాయ వాదులకు శిక్షణ అందుతుందని పేర్కొన్నారు. తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలలో మీడియేషన్ మన కంటె చాలా ముందు ఉన్నదని తెలిపారు. మీడియేషన్ ద్వారా న్యాయవాదులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు.ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.



రాజగోపాల్ మాట్లాడుతూ చెన్నై నుంచి మాస్టర్ ట్రైయినర్లు న్యాయవాదులకు మీడియేషన్ కేసులు డీలింగ్ లో ప్రాక్టికల్ స్కిల్స్ అందించేందుకు వచ్చారని తెలిపారు. ఈ శిక్షణ వల్ల కుటుంబ వివాదాలు, మోటారు వెహికల్ ప్రమాదాల కేసులు, సివిల్ కేసులు లిటిగేషన్ పెంచకుండా ఏ విధంగా పరిష్కరించాలో అవసరమైన స్కిల్స్ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**--- మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం పూర్తి చేయాలి**

**--- వైరా, కొణిజర్ల మండలాలలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, మార్చి 08 (జర్నలిస్ట్ ఫైల్) : పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం వైరా, కొణిజర్ల, మండలాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈ కార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు, 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కలెక్టర్ తన పర్యటనలో కొనిజర్ల మండలం పెద్దగోపతి లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వెల్పుల విజేత, తహసీల్దార్లు సురేష్, అరుణ, ఎంపిడివోలు సక్రునాయక్, వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కుమార్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భావితరాలకు స్ఫూర్తి నాటితరం మేటి నాయకులు : మంత్రి నాదెండ్ల



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**దేశాభివృద్ధి తద్వారా తమ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా సేవలందించిన నాటితరం మేటిరాజకీయ నాయకుల్లో కొత్త రఘురామయ్య ఒకరిని భావితరాలకు వారు గుర్తుండేలా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ముదావహమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కొత్త రఘురామయ్య కామసూత్ర ఆవిష్కరణ సందర్భంగా పుష్పాంజలి ఘటించారు. తెనాలి విజయవాడ రహదారిలో, విఎస్సార్ కళాశాల ఎదురుగా గల, తెనాలి బండ్ పై, పరుచూరి మీనాక్షి దేవి సీతారామాంజనేయులు ఏర్పాటుచేసిన, మాజీ కేంద్రమంత్రి కొత్త రఘురామయ్య కాంస్య విగ్రహాన్ని ఆదివారం మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో, ముగ్గురు ప్రధానుల వద్ద కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన కొత్త రఘురామయ్య, తమ ప్రాంతా అభివృద్ధి కోసం విలువైన సేవలు అందించారని ఆయన సేవలను కొని యాడుగుతూ నివాళులర్పించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, కొత్త రఘురామయ్య కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళా మణులు అన్ని రంగాలలో రాణించాలి




○ **అవోప అధ్యక్షుడు ముచ్చర్ల శేషయ్య**

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళా మణులు అన్ని రంగాల్లో రాణించాలని బి మఠం ఆవోపా మండల అధ్యక్షుడు ముచ్చర్ల శేషయ్య పేర్కొన్నారు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు అయ్యాపు సురేష్ హాజరయ్యారు. అవోపా అధ్యక్షులు ముచ్చర్ల శేషయ్య కార్యదర్శి పత్తి సురేష్ కోశాధికారి బింగి సురేష్ మహిళా మండలి అధ్యక్షురాలు ముచ్చర్ల వెంకటసుబ్బమ్మ సౌమ్య దీప్తి రుక్మిణి విజయలక్ష్మి దేవి సరస్వతి స్రవంతి లకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం చేసి అనంతరం మహిళలను ఉద్దేశించి వారి నైపుణ్యతను చాటుకుని ముందుకు రాణించాలని శేషయ్య ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో అమరావతి బ్రహ్మం దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు బింగి సూర్యనారాయణ ముచ్చర్ల రాధాకృష్ణ సుంకు నాగేశ్వరరావు సుంకు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## పేద మహిళలకు చీరెలు పంపిణి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**మతాలకు అతీతంగా మానవత్వాన్ని చాటుతు సందర్భాను సారంగా సామాజిక సేవలకు తగు ప్రాధాన్యత నిచ్చే 15వ, వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వర్రావు ఆధ్వర్యంలో, నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. స్థానిక గురవయ్య కాలనీ డొంకరోడ్ లోగల జీసెస్ క్రీస్తు ప్రార్ధనా మందిరంలో, ఆదివారం 15వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వర్రావు మాతృమూర్తి సరోజినమ్మ, ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని, పేద మహిళలు 100 మందికి చీరెలు, భోజనం బాక్స్ లు, పంపిణీ చేశారు. కోటేశ్వర్రావు సేవా దృక్పదాన్ని, చర్చి పెద్దలు ప్రశంశించి, దుశ్శాలువతో సత్కరించారు.

కోటేశ్వర్రావు మాట్లాడుతు మనకున్న దాట్లో, సమాజం పట్ల బాద్యతగా తోటివారి ప్రయోజనం కోసం ప్రతి ఒక్కరు ఎంతోకొంత సాయం చేయడం అలవర్చుకోవాలన్నారు.

ఈకార్యక్రమంలొ గుంటూరు కోటేశ్వరరావు దంపతులతో పాటు, గుంటూరు గోపి దంపతులు, మాతంశెట్టి కొండయ్య, మాతం శెట్టి గోపాలరావు, కేశంశెట్టి శంకర్రావు, వడ్లమూడి చంద్రశేఖర్, 34వ, వార్డు కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, ఆలపాటి సుధీర్, కేతంశెట్టి బాజీ, బాబి, అశోక్, రాజేష్, రాము, పణిబాబు, నరేంద్ర, పొట్లూరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమలోని శక్తిని గుర్తించి సమాజంలో ముందుకు రావాలి

○ **నియోజకవర్గ మహిళలకు అండగా నిలబడుతున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవిని ఘనంగా సత్కరించిన మహిళలు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొరిటెపాడు మాజేటి రామ్ కళ్యాణ మండపంలో ఎన్డీయే కూటమి మహిళా నేతల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి హాజరయ్యారు. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి నియోజకవర్గ మహిళల సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మహిళా గ్రీవెన్స్ లో తమ సమస్యలకు పరిష్కారం పొందిన మహిళలు సభా సాక్షి మాట్లాడి, తమ సమస్యలను పరిష్కరించి, తమకు తమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు భారతీయ సంస్కృతిలో ఎప్పటి నుంచో అత్యున్నత స్థానం ఉందని, కుటుంబానికి మొదటి గురువు, ధైర్యం ఇచ్చే వ్యక్తి, ప్రేమను పంచే శక్తి మహిళేనని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని, మహిళల సామర్థ్యాన్ని ఎవరైనా గుర్తించాలి అనే భావనకంటే ముందుగా మహిళలు తమలోని శక్తిని తాము గుర్తించుకోవడం ముఖ్యమని అన్నారు.

చరిత్రలో రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయ మహిళలు ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. మహిళ ఒకరికొకరు తోడుగా నిలిస్తే సమాజంలో గొప్ప మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ రోజు మహిళా కమిటీ సభ్యులు కలసి మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం మహిళల ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. మహిళలు సోషల్ మీడియా, టీవీ సీరియల్స్ వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని, ఇంకా ఎన్నో ఆడపిల్లలు భయం, సందేహాలతో గడప దాటలేని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని సమాజంలో ముందుకు తీసుకురావడం మన అందరి బాధ్యత అని అన్నారు. మహిళలు తమలోని ధైర్యం, జ్ఞానం, సామర్థ్యాన్ని గుర్తించి ప్రతి రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెద్దలు రంగనాయకమ్మ, కమలాదేవి, బ్రహ్మకుమారి సకేల్, మంజుల రెడ్డి, దాసరి జ్యోతి, రాధామాధవి మరియు ట్రాన్స్‌జెండర్ ప్రతినిధి నీరజలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ముత్తినేని శివలీల, కోగంటి రంగనాయకమ్మ, పసుపులేటి కమలాదేవి, చెరెడ్డి మంజులారెడ్డి, షేక్ సజిలా, శనక్కాయల రాధామధవి, బ్రహ్మకుమరిస్, మణి కుమారి, రాజ్యలక్ష్మి, పంచుమర్తి కల్పన, నంది సరస్వతి, బిట్రగుంట మల్లిక, షేక్ ఖాదర్ బీ, దర్శనపూ విజయ లక్ష్మీ, కటకం శెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలు, ప్రజాప్రతినిధులు, ఎన్డీయే కూటమి మహిళా నేతలు, కార్పొరేటర్లు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు.

## కూటమి పాలనలో మహిళలకు అగ్ర తాంబూలం

○ **అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు**

○ **స్త్రీశక్తి, తల్లికి వందనం, డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక ప్రోత్సాహం**

○ **అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు మహిళలకు ప్రాధాన్యం**

○ **గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

○ **ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళలకు ఘన సత్కారం**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలను ఎమ్మెల్యే నసీర్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమదైన శైలితో రాణించాలని మహిళా దినోత్సవం సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మా కార్యాలయంలో వేడుకలు నిర్వహించాం. మహిళా సాధికారత కోసం నాడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు చట్టసభల్లో స్థానం కల్పిస్తే.. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్త్రీశక్తి పథకం, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళా లోకానికి అగ్ర తాంబూలమిచ్చారని అన్నారు. దీంతోపాటు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూ.. ఈ కార్యక్రమంలోనూ మహిళలకు ప్రాధాన్యమిస్తున్నారని వివరించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన గొప్ప ఆలోచనలతో పాఠ్య పుస్తకాల్లోనూ మహిళలు వంటింటి కుందేలుగా ఉండటానికి వీల్లేదని నిశ్చయించారని, ఈ మేరకు ఇంటి పనిలో కుటుంబ సభ్యులందరూ భాగస్వాములయ్యేలా బొమ్మలు రూపొందించారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని చెప్పారు. చిరు వ్యాపారాలు, చేతివృత్తులు, వ్యవసాయానికి సంబంధించిన పనుల ద్వారా మహిళలు కుటుంబ ఆదాయాన్ని పెంచుతున్నారని పేర్కొన్నారు. డిజిటల్ విద్య, నైపుణ్య శిక్షణల ద్వారా మహిళలు కొత్త అవకాశాలకు పునాదులు వేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని వివరించారు. సమాజంలో మహిళలకు సమాన గౌరవం, హక్కులు కల్పించినప్పుడే సాధికారత నిజంగా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోతురాజు సమత, ముప్పవరపు భారతి, వేముల జ్యోతి, ధనలక్ష్మి, కనకదుర్గ, ఐ కనకదుర్గ, బిట్రగుంట మల్లిక, తిరువులూరి పద్మావతి, విజయలక్ష్మి, వజ్జా లక్ష్మి, శైలజ , ఇతర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పట్రా నాయుళ్ల కళ్యాణ మండపన్ని ప్రారంభించిన మఠాధిపతి వెంకటాద్రి స్వామి

○ **మఠంకి వేలాదిగా తరలివచ్చి ర్యాలీ చేపట్టిన పట్రా కులస్తులు**



**బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్ ):** తమ కులం ఉనికి కోసం మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో పట్రా నాయుళ్లు ఆదివారం నిర్వహించిన ర్యాలీ దద్దరిల్లింది. ఎన్నో ఏళ్లుగా తమ కులం అణగారి ఉందని తమకంటే తక్కువ ఉన్న కులాలను కూడా ప్రభుత్వం గుర్తిస్తుందని కానీ లక్షలాది మంది ఉండే పట్రా నాయుళ్ల కులాన్ని గుర్తించకపోవడం వారు తమ ఉనికిని చాటుకోవడానికి బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిమంది పట్రా కులస్తులు ఈ సమావేశానికి హాజరై తమ కులం అభ్యున్నతి కోసం కదం తొక్కారు. గతంలో తమ కులం గుర్తింపు లేక పోవడంతో చాలా ప్రాంతాల్లో ఉండేది తమ కులం చెబితే ఇదెక్కడి కులము అనేవారని అన్నారు. అలాంటి తరుణంలో ప్రస్తుతం మా కులం దినదినాభివృద్ధి చెందుతూ రాజకీయంగా కూడా ఎదుగుతుండడంపై తమకు కూడా రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని వారు కోరారు. అలాగే తమ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసుకునేందుకై ప్రయత్నం లో ఉన్నట్లు వారికి తెలియజేశారు. ప్రభుత్వాలు ఎన్నో మారుతున్న కూడా తమ కులానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. కదిరి ప్రాంతంలో తమ కులం ఎమ్మెల్యేను నిర్ణయించే అంత జనాభా ఉందని అక్కడ మా కులం ఎవరికి మద్దతు తెలిపితే వారే ఎమ్మెల్యే అని వారు తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మా పట్రా కులాన్ని రాజకీయంగా గుర్తించి జనాభా ప్రాతిపదికపై పట్రా నాయులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వక్తలు ముక్తకంఠంతో తెలియజేశారు.

**పట్రా నాయుళ్ల అన్నదాన సదనం మరియు కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన పీఠాధిపతులు**

మండల కేంద్రంలోని తెలుగు గంగ ప్రాజెక్టుకు పోవు దారి యందు నూతనంగా ఏర్పాటు చేసిన పట్రా నాయుళ్ళ అన్నదాన సదనం మరియు కళ్యాణ మండపాన్ని ఆదివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారు వేద మంత్రాలు భాజ భజంత్రీల నడుమ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మొదట కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కత్తిరించి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజలు నిర్వహించి, టెంకాయ కొట్టి లాంఛనంగా ప్రసంగించారు. ఆయన రాక సందర్భంగా, వచ్చిన పట్రాకులస్తులు స్వామి వారితో పోటీపడి ఫోటోలు తీయించుకున్నారు. అనంతరం ఆయన భోజనశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా పట్రా నాయుళ్ల అధ్యక్షుడు గడ్డం గంగి నాయుడు బ్రహ్మంగారిమఠం పట్రా నాయుళ్ల అధ్యక్షులు తిప్పన బ్రహ్మయ్య, కోశాధికారి కొండ నారాయణ, డైరెక్టర్లు తిప్పన మాధవ నాయుడు, సారె రామానాయుడు ఎక్సైజ్ డిఎస్పి రమేష్ రిటైర్డ్ తహసిల్దార్ బాలా నాయుడు మరియు వేలాదిమంది పట్రా కులస్తులు పాల్గొని జయప్రదం చేశారు.

## నేడు కృష్ణానది కుడివైపు రక్షణ గోడకు శంఖుస్థాపన



○ **రూ.294.20 కోట్ల నిధులు మంజూరు**

○ **ఎన్నికల హామీ ఇచ్చిన మాట నెరవేర్చుకున్న నారా లోకేష్**

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** కృష్ణా నది కుడివైపు తాడేపల్లి సీతానగరం మహానాడు ప్రాంత వాసులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులు పడ్డాయి. మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కల రక్షణ గోడ నిర్మాణానికి ఎలక్షన్ ప్రచారంలో రచ్చబండ కార్యక్రమం లో నారా లోకేష్ ఇచ్చారు.

ఇచ్చిన హామీ ని నిలబెట్టుకునే విధంగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ. 294.20 కోట్లతో కృష్ణా నది కుడివైపు చేపట్టనున్న రిటైనింగ్ వాల్(రక్షణ గోడ) నిర్మాణ పనుల కు మంత్రి నారా లోకేష్ సోమవారం ఉదయం 9 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు.

## లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించిన తులసీ ధర్మ చరణ్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతి రోడ్డు లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవస్థానం తిరుణాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్న ప్రసాదం కార్యక్రమం వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ చేతుల మీదుగా నిర్వహించారు. దేవస్థాన పాలకవర్గ సభ్యులు కన్నసాని విజయకుమార్(రాజా ), కన్నసాని రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో తులసి ధర్మ చరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తులసి ధర్మ చరణ్ మాట్లాడుతూ దేవాలయ విశిష్టతను వివరించారు. సాంప్రదాయంగా దేవస్థాన నిర్వహణతో పాటు సామాజి కార్యక్రమాల ద్వారా దేవస్థానం పాలకవర్గం చేస్తున్న కృషి కి ఆయన అభినందించారు. తొలిత తులసి ధర్మ చరణ్ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాములకు పూజలు నిర్వహించారు. వేద పండితులు తులసి ధర్మ చరణ్ కు ఆశీస్సులు అందజేశారు. అనంతరం తులసి ధర్మ చరణ్ చేతుల మీదుగా మీదుగా భక్తులకు, పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేసి, అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకవర్గ సభ్యులు కన్నసాని బాజీ, కిలారి ఆదినారాయణ, గాజుల సాయిరాం, తెలప్రోలు వెంకట్రావు, బాలు, అనిల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో... తెలుగుమహిళల మహిళాదినోత్సవ వేడుకలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాలలో గౌరవప్రదంగా రాణిస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రాజకీయరంగంలో రాణిస్తున్న తెలుగు మహిళలు, ఆదివారం ఆదర్శవంతంగా నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆహ్లాదంగా కొనసాగాయి.

ఈ సందర్భంగా, భర్తను కోల్పోయి ఒంటరి జీవితాన్ని గడుపుతూ, వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తు, కుటుంబాన్ని పోషిస్తున్న మహిళలను గుర్తించి సత్కరించారు. తొలుత మహిళా దినోత్సవ సందర్భంగా, సీనియర్ తెలుగుమహిళ దేవినేని రమాదేవి ఆధ్వర్యంలొ కేక్ కట్ చేసి మహిళలు తమఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ నాయకురాలు పరుచూరి రమ్య మీడియాతో మాట్లాడుతూ మహిళా దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. గృహిణిగా జీవితకాలం విలువైన సేవలు అందించే మహిళలకు మహిళా దినోత్సవం ఓ ఉత్సాహమని అన్నారు.

తెలుగు మహిళలు ఆదర్శవంగా జీవిస్తు, పార్టీ వికాసం కోసం విలువైన సేవలు అందించాలన్నారు. అనంతరం అంగళకుదురు వద్దగల స్వధార్ హోమ్ లో అన్నదాన సేవలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలు మేరకు, నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవినేని రమాదేవి, గుమ్మడి భావన, కొండ రమాదేవి, మహిళా కౌన్సిలర్లు, దివి అనిత, బోయపాటి అరుణ, పార్టీ లోని వివిధ పదవుల బాధ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## 10న జన్ సున్ వాయ్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జన్ సున్ వాయ్ (పబ్లిక్ హియరింగ్) కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్వ గుంటూరు జిల్లా పరిధికి సంబంధించి దీనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్ సున్ వాయ్ ను 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుందని, ప్రజల నుండి వినతులు, పెండింగ్ అంశాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# ఘనంగా అంతర్జాతీ మహిళా దినోత్సవ వేడుకలు

○ **ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**

○ **రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన మహిళా ఉద్యోగులు**




**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్ ):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం నాడు తుమ్మలపల్లికళాక్షేత్రం, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాంగణం, విజయవాడ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంమహిళా విభాగం ఆధ్వర్యంలోరాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన వందలాది మహిళా ఉద్యోగులతో మహిళాసాధికారతా వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో చేసినవిశేషకృషిని గుర్తిస్తూ మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం అవగాహన కల్పించడం లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. గత రెండు దశాబ్దాలుగా మహిళా దినోత్సవం పేరు మీద కేవలం ముగ్గుల పోటీలు, లెమన్ ఉ స్పూన్, మ్యూజికల్‌చైర్స్ వంటి ఆటలు నిర్వహిస్తూ కొన్ని ఉద్యోగ సంఘాలు మహిళా సాధికారతపై నడిపిన ప్రహసనాన్ని ఆవేదనతో ఈసమావేశం నిరసించడం జరిగింది. మహిళల సాధికారత లక్ష్యంగా ఉదయం నుండి ఆయా రంగాలలో నిష్ణాతులైనమహిళలు తమ సందేశాన్ని వినిపించారు. తమ కరతాళధ్వనులతో ఆహ్వానించారు. ప్రసంగాలమరింత శోభనిచ్చాయి. విశేష కృషి చేసిన మహిళా ఉద్యోగులువక్తలు తమ ప్రసంగాలలో మహిళా సాధికారత కోసం ఇచ్చిన సూచనలు, సలహాలనుమధ్యలో చిన్నారులతో చేసిన నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి మరింతగా శోభనిచ్చాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం 'స్త్రీ శక్తి అవార్డులు - 2026"లకు తమ రంగాలలో విశేష కృషి చేసిన రాష్ట్ర, జాతీయ స్థాయిలో పరుగుల పోటీలో అనేక పతకాలు పొందిన రామసుబ్బమ్మ (పరుగుల బామ్మ ) కావలి రూరల్ మండలం నెల్లూరు జిల్లా, వైద్యరంగంలో విశేష సేవ చేస్తున్న హిమబిందు నల్లూరి, డాక్టర్ రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ హైదరాబాద్. తొలి తరం హాకీ క్రీడాకారిణిగా విశేష సేవలు చేస్తున్న జాను గాలియట్ రోడ్రిగ్స్, స్పోర్ట్స్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విశాఖపట్నం ఎంపిక చేసి ఘనంగాసత్కరించి స్త్రీ శక్తి అవార్డులు అందచేయడం జరిగింది.

లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు– సామాజిక సేవారంగంలో గత 47 సంవత్సరాలుగా మహిళల హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, భద్రత కోసం పనిచేస్తున్న డాక్టర్ బొల్లినేని కీర్తి, అధ్యక్షురాలు, వాసవ్య మహిళామండలి లను జీవన సాఫల్య పురస్కారం క్రింద ఎంపిక చేసి అవార్డుఅందచేశారు. అవార్డు గ్రహీతలు తమకుఅందచేసిన పురస్కారాల పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కె. ఆర్. సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మాట్లాడుతూమహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం కృషిచేస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని వారి సాధికారత కోసం తమ సంఘం నిరంతరం పాటుపడుతుందని తెలియచేయడం జరిగింది. ఉద్యోగ నిర్వహణలో మహిళల పనివేళల విషయంలో సమయపాలన ఉండే విధంగా వివిధ శాఖల అధికారులుచర్యలు తీసుకోవాలని కోరారు . మహిళా ఉద్యోగుల హక్కుల విషయంలో తమ సంఘం రాజీలేని పోరాటంచేస్తుందని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డా పి. లీలావతి, ప్రధాన కార్యదర్శి పి. హేమలత, రాష్ట్ర సహ అధ్యక్షురాళ్లు డి. మంజులాదేవి, ఎల్. పద్మావతి, పి. నీలవేణి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. గాయత్రి, రాష్ట్ర కోశాధికారి కె. ఇందిరా దేవి మరియు రాష్ట్ర కార్యవర్గసభ్యులు, ఎన్. టి. ఆర్. జిల్లా అధ్యక్షురాలు వై. రేణుక, కార్యదర్శి జె. సుజాత, 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఐక్యవేదిక సభ్యసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, వందలాది మహిళా ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఎమ్. రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# నాటిరాజకీయాల్లో జనం మెచ్చిన నేత కొత్తరఘురామయ్య




○ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్రప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** నాటి రాజకీయాలలో జనం మెచ్చిన నేతగానె కాకుండా కేంద్ర మంత్రిగా సుధీర్ఘకాలం సేవలందించిన నాయకులు కొత్త రఘురామయ్య అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి బండ్ పై ఆదివారం మాజీ కేంద్రమంత్రి, గుంటూరు పార్లమెంట్ మాజీ సభ్యులు కొత్తరఘురామయ్య, కాంశ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా హోటల్ గౌతమ్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి కుమార్ పంప్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు గుంటూరు జిల్లా వాసిగా కొత్త రఘురామయ్య, క్రియాశీలక రాజకీయ నేపథ్యం, ప్రజా నాయకుడుగా అందించిన సేవలను వివరించారు. తన బాల్యంలొ తండ్రి శివరామకృష్ణయ్య వెంట రాజకీయ సభలకు వెళ్ళిన సంగతులను గుర్తు చేసుకున్నారు. నాటి గుంటూరు పార్లమెంటు సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా కొత్త రఘురామయ్య, నాటి రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరించిన అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి మీనాక్షి, సీతారామాంజనేయులు,సంఘం డైరీ మాజీ ఎండి వాసిరెడ్డి హనుమంతరావు, ఛాయా రవీంద్ర, పాలడుగు జయనాగలక్ష్మి, కొత్త చిన్న భుజంగరావు, హైకోర్టు న్యాయవాది వాసిరెడ్డి ప్రభుదాస్, సిపిఎం నాయకులు ములక శివసాంబిరెడ్డి, నన్నపనేని బసవ పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతికి జరిగిన అవమానం దేశానికే అవమానం



○ టీఎంసీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆగ్రహం

○ రాష్ట్రపతి పర్యటనలో ప్రోటోకాల్ పాటించలేదని మమతా ప్రభుత్వంపై విమర్శలు

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్):** దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పట్ల పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరి తీవ్రంగా ఆక్షేపణీయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు.
సంతాల్ సమాజం గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేందుకు నిర్వహించిన ఇంటర్నేషనల్ సంతాల్ కాన్ఫరెన్స్‌లో ఆ సమాజానికి చెందిన వారికే పూర్తిగా పాల్గొనే అవకాశం లేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రపతి పర్యటనకు తగిన గౌరవం, ప్రోటోకాల్, సమన్వయం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని, అయితే మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిందని విమర్శించారు.
దేశ పౌరుల రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే కాకుండా, దేశ రాష్ట్రపతి గౌరవాన్ని కూడా కాపాడలేని పరిస్థితి టీఎంసీ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆయన పేర్కొన్నారు. గిరిజన సోదర సోదరీమణులు నిర్వహించిన కార్యక్రమంలో దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అవమానించడం దేశానికే అవమానమని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరిని ఈ సంఘటన కలిచివేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



**అమరావతి, ( జర్నలిస్ట్ ఫైల్):** ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పారామెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా తమ సమస్యలను మంత్రికి వివరించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపు, సంక్షేమ పథకాల అమలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.
మంత్రిని కలిసిన వారిలో వైద్య మిత్ర రాష్ట్ర దళిత గిరిజన ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి, పారామెడికల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఆదిలక్ష్మి, జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్, పలనాడు అసోసియేషన్ వైద్య మిత్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన పారామెడికల్ ఔట్సోర్సింగ్ నాయకులు కూడా పాల్గొన్నారు.

# మమతా ప్రభుత్వాన్ని దేశం క్షమించదు : ప్రధాని మోదీ



**ఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్) :** పశ్చిమ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్మును మమతా ప్రభుత్వం అవమానించిందన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దేశంతోపాటు నారీ శక్తి క్షమించదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఆమెను ఈ విధంగా అవమానించిందంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం తన పర్యటన సందర్భంగా మమతా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై రాష్ట్రపతి ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. శనివారం పశ్చిమ బెంగాల్‌లో తన పర్యటన సందర్భంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరించిన తీరుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పెదవి విరిచారు. తన పర్యటన వేళ.. రాష్ట్రప్రభుత్వం సరైన చర్యలు చేపట్టలేదని ముర్ము వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యలపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. ఇవి బీజేపీ ఆదేశాలతో.. రాజకీయపరమైనవని ముర్ము వ్యాఖ్యలను సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు.
పశ్చిమ బెంగాల్ వేదికగా 9వ అంతర్జాతీయ సంతాలి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. దేశ రాష్ట్రపతి హోదాగా అత్యున్నత పదవిలో ఉన్న ముర్ము శనివారం పశ్చిమ బెంగాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ, ఆమె కేబినెట్ సహచరులు ఎవ్వరూ ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇక ప్రోటోకాల్ ప్రకారం ఎయిర్ పోర్టులో ముర్ముకు వారెవ్వరూ స్వాగతం పలకలేదు. అలాగే ఈ అంతర్జాతీయ సమావేశానికి భారీగా ప్రజలు హాజరుకారని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. దాంతో ఈ సదస్సు వేదికను మరో ప్రాంతానికి మార్చింది. మొత్తం ఈ వ్యవహారంతో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఆరోపణలు గుప్పించింది. ఈ ఆరోపణలను సీఎం మమతా బెనర్జీతోపాటు ఆ పార్టీ నేతలు తిప్పికొట్టారు. మరో రెండు నెలల్లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని.. అలాంటి వేళ మోదీ నేతృత్వంలోని బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోందంటూ సీఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.

# పార్టీ నిర్మాణానికి బలమైన పునాది బూత్ కమిటీలు

○ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్--2026 కార్యక్రమంలో భాగంగా గుంటూరు రెండో మండలంలో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రశిక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో మొదటి కాలాంశానికి వక్తగా జూపూడి రంగరాజు హాజరై పార్టీ చరిత్ర, అభివృద్ధి మరియు సిద్ధాంతాలపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రాజకీయ పరిస్థితుల్లో ఒక ప్రత్యేక సందర్భంలో జనసంఘ్ పార్టీ ఆవిర్భవించిన విధానం, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిన విధానం గురించి వివరించారు.
అలాగే ప్రారంభ దశలో కేవలం రెండు పార్లమెంట్ సీట్లతో ప్రారంభమైన పార్టీ, క్రమంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ దేశవ్యాప్తంగా విస్తరించి నేడు దేశాన్ని నడిపించే స్థాయికి ఎలా ఎదిగిందో కార్యకర్తలకు వివరంగా తెలియజేశారు. పార్టీ అభివృద్ధి ప్రయాణం, సిద్ధాంతాలు మరియు కార్యకర్తల పాత్ర గురించి ఆయన విశదీకరించారు.
అనంతరం రెండవ కాలాంశానికి వక్తగా భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వి. సుబ్బారావు హాజరై పార్టీ కార్యకర్తలకు కార్య విస్తరణ మరియు బూత్ మేనేజ్మెంట్ పై సమగ్రంగా వివరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కింది స్థాయి నుండి పై స్థాయి వరకు బలమైన నిర్మాణం ఏర్పడాలంటే బూత్ కమిటీలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో కార్యకర్తలు చురుకుగా పనిచేస్తే పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతాయని వై వి సుబ్బారావు తెలిపారు.
అలాగే బూత్ స్థాయిలో సభ్యత్వ విస్తరణ, ప్రజలతో నిరంతర సంబంధం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ మరింత బలపడుతుందని చెప్పారు. గ్రామ మరియు మండల స్థాయిలో కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను తెలుసుకొని పార్టీ నాయకత్వానికి తెలియజేయాలని వై వి సుబ్బారావు సూచించారు.
ఈ ప్రశిక్షణ కార్యక్రమం ద్వారా కార్యకర్తలకు పార్టీ నిర్మాణం, బూత్ మేనేజ్మెంట్ మరియు కార్య విస్తరణపై స్పష్టమైన అవగాహన ఏర్పడిందని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళాసాధికారతకు కూటమి నాయకత్వంలో బహుళ ప్రయోజనాలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** మహిళలు అన్నిరంగాలలో రాణించేదుకు కూటమి ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని, ఆ అవకాశాలను అందిపుచ్చుకుని ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా రాణించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వీరమహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెనాలి క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ వీర మహిళలతో సమావేశమైన తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్య, రాజకీయాలు, వ్యాపారం, సేవా రంగం వంటి అన్ని విభాగాలలో మహిళలు ముందుండి తమ ప్రతిభను చాటుతూ మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలొ జనసేన వీరమహిళలు పాల్గొన్నారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు తేనేటి విందు



**చల్లపల్లి ( జర్నలిస్ట్ ఫైల్):** జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళలకు ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు తేనేటి విందు ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవని అన్నారు. వారి కృషి వల్లే టీచర్లు,విద్యార్థులు ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన పాఠశాల వాతావరణంలో వుంటున్నారన్నారు. పారిశుధ్య కార్మికులకు సామాజిక భద్రత కల్పించడంతోపాటు వారి శ్రమకు తగ్గ వేతనాలను పెంచి,సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని సురేష్ బాబు వారికి హామీ ఇచ్చారు.

# దేశ ప్రగతికి మూలస్తంభం మహిళ: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

○ మహిళలకు ఆదర్శం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్

○ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది ఎన్టీఆర్ మహిళా ఆర్థిక ప్రగతే ఆశయంగా ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు

○ మహిళలకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** ఓర్పుకు, సహనానికి, త్యాగానికి, సేవకు ప్రతిరూపం మహిళలని, మహిళా అభివృద్ధి దేశ ప్రగతికి మూల స్తంభమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డు కన్వర్షన్ హాల్లో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థకు, సృష్టికి మూలం మహిళలని, సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించేది మహిళలేనని కొనియాడారు. తాను ఇంతటి స్థాయికి ఎదిగి విజయాలు సాధించడానికి కారణం నా తల్లి అని, నా కుటుంబ యోగ క్షేమాలు, బాధితులను సమర్థవంతంగా నిర్వహించడం వలనే నేను విజయాలు సాధించగలిగానని, కుటుంబ వ్యవస్థకు మూలం మహిళలని తెలిపారు. దేశంలో ప్రతి మహిళ తల్లిగా భార్యగా కుటుంబ బాధ్యతలు మోసే మహిళా శక్తిని వివరించారు. రాష్ట్రం, దేశ అభివృద్ధిలో నేడు మహిళల భాగస్వామ్యం, వారి త్యాగం మరోలెనిదన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్ద పేట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దేశ మహిళ లోకానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆమె జీవితంలో ఎన్నో కష్టాలు, నష్టాలు, అవమానాలు చవిచూసి దేశ రాష్ట్రపతిగా ఎన్నో విజయాలు సాధించి దేశ నారీమణులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర హోం మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పదవులను సీఎం చంద్రబాబు మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జాయింట్ కలెక్టర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అనేక సేవలందిస్తున్నారని వివరించారు. నేడు మహిళలు సమాజానికి అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించింది అన్న ఎన్టీ రామారావు అని, ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల ఆర్థిక అభివృద్ధికి డ్వాక్రా సంఘాలను తీసుకువచ్చింది సీఎం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. అంతేకాకుండా మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలని ఆశయంతో నేడు సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు నడుస్తున్నారని తెలిపారు. ఆర్థిక ప్రగతి వెసులుబాటుకు కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు, ప్రతి పేద బిడ్డ చదువుకోవాలని తల్లికి వందనం ఇస్తూ మహిళా అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అలాగే మహిళా రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని వివరించారు.
శివశక్తి ఫౌండేషన్ ద్వారా విద్యలో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత విద్యను అభ్యసించే వారికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. చీఫ్ విప్ జీవీ సతీమణి శివశక్తి లీలా ఆ అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ విజయాలు సాధిస్తున్నారన్నారు. ఒకప్పుడు వంటింటికి పరిమితమైన మహిళ నేడు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, ఇంజనీర్ లతో పాటు అంతరిక్షంలో ప్రవేశించే స్థాయికి మహిళలు రాణించడం మనకెంతో గర్వకారణమన్నారు. కుటుంబ వ్యవస్థలో పిల్లలను బాల్య దశ నుండి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో మహిళల సేవలు ఎనలేనిమన్నారు. మహిళలు ఏ స్థాయిలో ఉన్న మన సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కమిషనర్ శివరాం ప్రసాద్, అధికారులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# స్త్రీ అనంత శక్తికి ప్రతీక... మోదీ పాలనలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం






**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** మహిళలకు గౌరవం ఇవ్వడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. మన భాషలో "స్త్రీ" అనే ఒక్కపదానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలుగు భాష మాట్లాడటం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఎప్పుడైతే బాధపడతారో అప్పుడే సమాజంలో కలహాలు, యుద్ధాలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ "స్వస్థ నారి" నినాదంతో మహిళల సాధికారత కోసం ముందుకు వెళున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలను కించపరిచే విధంగా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించిన ఆయన, అలాంటి ధోరణి కారణంగానే 2024 ఎన్నికల్లో వారికి కేవలం 11 సీట్లు వచ్చాయని అన్నారు. వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ సీట్లు కూడా ప్రజలు ఇవ్వబోరని వ్యాఖ్యానించారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా, విశ్వ ఆయుర్వేద పరిషత్తు ఆంధ్రా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో "స్త్రీ శక్తి పంచకం" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధామాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రీనేటల్, పోస్ట్నేటల్ కేర్‌పై ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలతో పాటు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్నిగ్ధ ఆయుర్వేదిక్ హాస్పిటల్, భాస్కర ఆయుర్వేద వైద్యశాల వైద్యులు ఉచిత కన్సల్టేషన్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, స్త్రీ అనంతమైన శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీ పాత్ర అత్యంత ప్రత్యేకమైందని, ప్రతి కుటుంబానికి స్త్రీనే కేంద్రబిందువని అన్నారు. ప్రేమ, ఆదరణ, కుటుంబ నిర్వహణ, గురుత్వ బాధ్యతలన్నీ మహిళ చేతుల్లోనే ఉంటాయని తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షణకు, సురక్షిత మాతృత్వానికి, సమతుల ఆహారం, రక్తహీనత నివారణ, చట్టపరమైన రక్షణ, మానసిక స్థైర్యం వంటి అంశాలపై సమాజం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా-–పురుష సమన్వయం పెరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ మాట్లాడుతూ, మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడమే నిజమైన సాధికారత అని అన్నారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటి ద్వారా కోట్లాది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు.
మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధామాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జూపూడి హైమావతమ్మ, మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, యడ్లపాటి స్వరూపరాణి,



బాలలత, డాక్టర్ చేతన్య, డాక్టర్ లక్ష్మీ శ్రావణి, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ గోపాలన్, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు పద్మజ, స్వాతి, ఉపాధ్యక్షులు స్వాతి, సాదువాని, వాణి వెంకట్, చాముండేశ్వరి, కార్యదర్శులు రమ్య, రాధిక, ఫర్హానా, కోశాధికారి డాక్టర్ స్రవంతి, జిల్లా నాయకురాలు విమలాదేవి, మంత్రి సుగుణ, కోలా రేణుకాదేవి, జూపూడి దుర్గాభవాని, రెడ్డి శివపార్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467